తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి:02 సంచిక :226 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 29 శుక్రవారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



### జార్ఖాండ్ రాష్ట్రంలో కొలువుదీరిన
## కొత్త ప్రభుత్వం
### 14వ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరేన్ ప్రమాణ స్వీకారం

**రాంచి,నవంబర్ 28 తెలుగు వెలుగు:**

జార్ఖాండ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం చీఫ్ హేమంత్ సోరేన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. రాంచీ లో జరిగిన ఈ కార్యక్రమానికి హేమంత్ సోరెన్ భార్య, పిల్లలు, తల్లిదండ్రులు షిబు సోరెన్, రూపి సోరెన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజశ్వి యాదవ్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునితా కేజ్రీవాల్, ఎంపీ రాఘవ్ చద్దా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇటీవలే జరిగిన ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 81 నియోజకవర్గాలకు గానూ జేఎంఎం కూటమికి 56 స్థానాలు, ఎన్డీయే కూటమికి 24 స్థానాలు లభించిన సంగతి తెలిసిందే.

# వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం




**ముంబై, నవంబర్ 28 తెలుగు వెలుగు**

కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ప్రియాంక తన తల్లి, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, సోదరుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. పోడియం వద్దకు వెళ్లిన ప్రియాంక.. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక.. చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌తోపాటు.. ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు.

# రుణమాఫీ పేరుతో పంగనామాలు
### ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగవేత



- రైతు భరోసాకు ఎగనామం
- పంటల కొనుగోళ్లకు శఠగోపం
- దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించన ప్రభుత్వం
- రామన్నపేటను రావణకాష్టం చేసింది
- లగచర్ల రైతులను జైలుపాలు చేసింది
- రైతులకు కాంగ్రెస్ ఏమీ చేసిందని రైతు పండుగ?
- అల్లుడి కళ్లలో ఆనందం చూసినందుకా?
- కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, నవంబర్ 28 తెలుగు వెలుగు:**

వివరాలు 2లో

# నేడు దీక్షా దివస్..
### తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు
### అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు

**హైదరాబాద్,నవంబర్ 28 తెలుగు వెలుగు**




తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్దపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించే కార్యక్రమం ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, దీక్ష దివస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఇంచార్జి పొన్నాల లక్ష్మయ్య, సికింద్రాబాద్, అంబర్ పేట,ఖా

వివరాలు 2లో

### ఇకపై 100 మార్కులకు
## ఎగ్జామ్స్
- ఇంటర్నల్ మార్కుల విధానం పూర్తిగా రద్దు
- తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు అలర్ట్
- మార్కుల విధానంలో భారీ మార్పులు
- 2024-25 విద్యా సంవత్సరం నుంచే అమలు
- ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ విద్యాశాఖ

**హైదరాబాద్,నవంబర్ 28తెలుగు వెలుగు**

రాష్ట్రంలోని పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు జరిగాయి. ఇకపై పదో తరగతి పరీక్షలను 100 మార్కులకే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.





# మీ పద్ధతి అస్సలు బాగాలేదు
### ప్రతిపక్ష నేతలపై రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి
### జగదీప్ ధన్‌కర్ ఆగ్రహం

**న్యూఢిల్లీ, నవంబర్ 28 తెలుగు వెలుగు**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమై నేటికి మూడు రోజులైంది. మూడు రోజుల నుంచి ఉభయసభలను అమెరికాలో అదానీ సంస్థపై కేసుల అంశం కుదిపేస్తుంది. అదానీ సంస్థపై కేసుల గురించి చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. దాంతో సభలు వాయిదాపడుతూ వస్తున్నాయి.

వివరాలు 2లో



## మెజారిటీ వచ్చినా ఎందుకు సీఎంను ఎంపిక చేయడం లేదు : సంజయ్‌రౌత్

**ముంబై, నవంబర్ 28 తెలుగు వెలుగు**

మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాలు విడుదలై రోజులు గడుస్తున్నా, మహాయుతి కూటమి ఫుల్ మెజారిటీ సాధించినా ఇంకా ముఖ్యమంత్రిని ఎందుకు ఎంపిక చేయడం లేదని ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ ప్రశ్నించారు.

వివరాలు 2లో

### మరో 3 లక్షల మందికి
# త్వరలో రుణమాఫీ
### ఈనెల 30న ఖాతాల్లోకి డబ్బులు
### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

**హైదరాబాద్,నవంబర్ 28 తెలుగు వెలుగు:**



రుణమాఫీ కాని వారిని డబ్బులు జమ చేయటంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. బుధవారం షాద్ నగర్ లో మాట్లాడిన ఆయన%ౌ%పలు కారణాలతో రుణమాఫీ జరగని 3 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీన మహబూబ్ నగర్ లో జరగనున్న రైతుపండగ సందర్భంగా డబ్బులు జమ చేస్తామని ప్రకటన చేశారు.రుణమాఫీకి రూ.18 వేల కోట్లు ఖర్చు చేశామని.. మిగతా రైతులకు కూడా అందజేస్తామని తెలిపారు.

వివరాలు 2లో

### దివ్యాంగుల త్వరలోనే
# రూ.6,000 పింఛన్
### దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భార్తీచేస్తాం
### మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

**హైదరాబాద్, నవంబర్ 28 తెలుగు వెలుగు:**



మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క తాజాగా పెన్షన్‌కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. దివ్యాంగుల పింఛన్‌ని త్వరలోనే రూ.6,000కి పెంచుతామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పింఛన్ పెంపుపై ఆమె మాట్లాడారు. అలాగే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ నింపుతామని అన్నారు. మిగతా వారికీ పెంపు?: పెన్షన్ పెంపు అనేది ఒక్క దివ్యాంగులకు మాత్రమే ఉండదు. పెంచితే.. అన్ని రకాల పింఛను దారులకూ పెంపు ఉంటుంది. ఆ రకంగా చూస్తే వృద్ధులు, బీడీ కార్మికులు ఇలా అందరికీ పెంపు వర్తిస్తుంది.

వివరాలు 2లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## బంగ్లాదేశ్ లో మైనార్టీలను తరిమివేసే
# విద్వేష క్రీడ!

ఈ ఏడాది జులైలో ప్రధాని షేక్ హసీనా అధికారం నుంచి వైదొలిగిన నాటి నుంచి బంగ్లాదేశ్ లోని హిందూ మైనార్టీలు లక్ష్యంగా తీవ్ర స్థాయిలో దాడులు జరుగుతున్నాయి. హసీనాను దించివేసే క్రమంలో మొదలైన అల్లర్లు, దారుణాలు పెరుగుతున్నాయే కానీ తగ్గ లేదు. హిందవులు లక్ష్యంగా ఈ అల్లర్లు సాగుతూనే ఉన్నాయి. ఆధ్యాత్మికవేత్త చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్ ఆ దేశంలో మైనారిటీల దుస్థితికి తాజా ఉదాహరణ. మైనారిటీల హక్కుల కోసం గళం విప్పే దాస్ బంగ్లాదేశీ జాతీయ పతాకాన్నిఅవమానించారంటూ దేశద్రోహ నేరం మోపారు. ఆయనను అరెస్ట్ చేసి, బెయిలివ్వకుండా కస్టడీకి పంపారు. అంతేకాదు, అంతర్జాతీయ శ్రీకృష్ణ సమాజం(ఇస్కాన్)పై నిషేధం విధించనున్నట్టు బంగ్లా సర్కార్ ప్రకటించింది. ప్రస్తుతం ఆ పక్రియ కొనసాగుతోందని అటార్నీ జనరల్(ఏజీ) వెల్లడించారు. ప్రభుత్వం ఇస్కాన్ ని మత సంస్థగా పేర్కొంది. చిన్మయ్ అరెస్టు నేపథ్యంలో ఈ ప్రకటన తీవ్ర దుమారం రేపుతోంది. ఇస్లాం అధికారిక మతమైనా, లౌకికవాద, ప్రజాస్వామ్య దేశంగా, సమానత్వానికి రాజ్యాంగ బద్ధులమని చెప్పుకొనే బంగ్లా ఆ మాటకు తగ్గట్టు వ్యవహరించడం ఎప్పుడో మానేసింది. అందుకు తగ్గట్టే తాజాగా 'ఇస్కాన్'ను ర్యాడికల్, మత ఛాందసవాద సంస్థ అని బంగ్లా అటార్నీ జనరల్ అభివర్ణించడం ఆందోళనకరం. ఆధ్యాత్మిక చైతన్యం, పీడిత జన సముద్ధరణ కోసం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాల్లో పనిచేస్తున్న ఒక సంస్థపై అలాంటి నిర్ణయం తీసుకోవాలనుకోవడం బుద్ధిలేని పని. మరోవైపు, చిన్మయ్ అరెస్టును భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు పాకిస్థాన్‌ను తలపిస్తోందని అధికార బీజేపీ నేతలు మండిపడుతున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ÷-రస్తుతం బంగ్లాదేశ్‌లోభారత్‌పై వ్యతిరేక ప్రచారాన్ని పెంచే కార్యక్రమం నడుస్తోంది. తీవ్రవాద శక్తులను ప్రోత్సహించడం వంటివి బంగ్లాదేశ్‌ను పూర్తి అరాచక రాజ్యంగా మారుస్తున్నా యన్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం చర్యలే ఇందుకు కారణమని చెప్పాలి. హిందూ, బౌద్ధ దేవాలయాలపై దాడులు తరచూ జరుగుతున్నాయి. దేశంలో ఏదో ఒక చోట మైనార్టీలు, ముఖ్యంగా హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. షేక్ హసీనా రాజీనామా అనంతరం.. గతంలో నిషేధానికి గురైన 'బంగ్లాదేశ్ జమాతే ఇస్లామీ' వంటి తీవ్రవాద సంస్థలు మళ్లీ రెచ్చిపోతున్నాయి. ఈ తీరును చూస్తుంటే మైనార్టీ వ్యతిరేక భావజాలం పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. హసీనా వెళ్లిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో రాజకీయ శూన్యత ఏర్పడింది. అదే సమయంలో తీవ్రవాద సంస్థలు మళ్లీ రెచ్చిపోతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వీటిలో విదేశీ జోక్యం ఉందనే వారి వాదనను కొట్టిపారేయలేము. ఢాకాలోని పాక్ రాయబార సంస్థ ముందు చోటుచేసుకుంటున్న కార్యకలాపాలు ఇందుకు ఉదాహరణ. కొన్ని తీవ్రవాద సంస్థలతో పాకిస్థాన్ సన్నిహితంగా మెలుగుతోందనేది బహిరంగ రహస్యం. మైనారిటీలను పూర్తిగా తరిమేసి, బంగ్లాను హిందూ రహిత దేశంగా మార్చాలనే కుట్ర దీని వెనక ఉన్నట్టు కనిపిస్తోంది. ఈ అల్లర్లు, అల్పసంఖ్యాక హిందువులపై దాడుల వెనుక మత ఛాందస జమాతే ఇస్లామీ ఉందనేది స్పష్టం. హసీనా సర్కారు కాలంలో నిషేధానికి గురైన ఈ ర్యాడికల్ గ్రూపు, అలాగే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ)లు యూనస్ యంత్రాంగంలో భాగమే. అసలు ఈ ప్రయత్నమంతా ఇస్లామిక్ షరియత్‌ను ప్రవేశపెట్టి, బంగ్లాదేశ్‌ను ప్రజాస్వామ్య ఎన్నికలు,పార్లమెంట్‌తో పని లేని దేశంగా మార్చాలనే వ్యూహంలో భాగమని ఒక వాదన వినిపిస్తోంది.మరోవైపు, జూలై నాటి ప్రజా ఉద్యమంతో ఆఫ్ఘనిస్తాన్ లాగానే బంగ్లాను తమ ప్రయోగశాలగా చేసుకోవాలని పాశ్చాత్య ప్రపంచం భావిస్తున్నట్టుంది. అప్పుడిక బంగ్లా మరో తీవ్రవాద కేంద్రంగా మారే ప్రమాదముంది. అది భారత్‌కే కాదు... యావత్ ప్రపంచానికి నష్టం. నిజానికి, ఆసియా ? పసిఫిక్ కూటమిలో బంగ్లాను భాగం చేసుకొని, లబ్ది పొందాలని అమెరికా భావించింది. హసీనా సర్కార్ అందుకు ఒప్పుకోకపోవటంతో అది కుదరలేదు. మొన్నటి అమెరికా ఎన్నికల్లో ట్రంప్ గెలవడం బంగ్లాకు చెడు పరిణాయం. మధ్యంతర సర్కార్ సారథి ప్రొఫెసర్ మహమ్మద్ యూనస్ కు ట్రంప్ ద్వేషి గా పేరుంది. ట్రంప్ పగ్గాలు చేపట్టాక బంగ్లాపై కఠినవైఖరి అవలంబిస్తారని యూనస్‌కు తెలుసు. అందుకే, ఆలోగా మైనారిటీలపై అల్లర్లను ఆఖరి అస్త్రంగా చేసుకున్నారనే వాదన కూడా ఉంది. 1930లో బంగ్లాలో 30 శాతం పైగా ఉన్న హిందువులు ఇప్పుడు కేవలం 8 శాతానికి పడిపోయారనే వాస్తవం అక్కడ జరుగుతుందో చెప్పకనే చెబుతోంది. ప్రాణ భయంతో బతుకుతున్నఅక్కడి హిందువులను కాపాడేందుకు భారత ప్రభుత్వం క్రియాశీలంగా వ్యవహరిం చాల్సివుంది. కేవలం మాటలకు పరిమితం కాకుండా చేయగలిగినదంతా చేయాలి. యూనస్ సర్కార్‌పై అంతర్జాతీయంగానూ ఒత్తిడి తేవాలి.మంచు మాటున మహా కాలుష్యరాా

## మరో 3 లక్షల మందికి
# త్వరలో రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి

కుటుంబ నిర్ధారణ ప్రక్రియకు సమయం తీసుకోవటంతో పలువురు రైతులకు మాఫీ కాలేదని చెప్పారు. వ్యవసాయ శాఖాధికారులు గత 3 నెలలుగా రైతుల వివరాలు సేకరించారని తప్పులను సరిచేశారని వివరించారు.వీరందరికీ ఈనెల 30వ తేదీన డబ్బులు చేస్తామని స్పష్టం చేశారు. కాగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ స్కీమ్ ను పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో అధిక సంఖ్యలో రైతులకు రుణమాఫీ కాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం.. వారి వివరాలను సేకరించింది. కుటుంబ నిర్ధారణ చేసేందుకు మూడు నెలలపాటు సమయం తీసుకుంది. ఈ ప్రక్రియ పూర్తి కావటంతో రుణమాఫీ కాని వారికి స్కీమ్ ను వర్తింపజేయనుంది.

## దివ్యాంగుల త్వరలోనే
# రూ.6,000 పింఛన్

మొదటి పేజీ తరువాయి

అందువల్ల పెన్షన్ పెంపు అనేది ఇప్పుడు కీలక అంశంగా మారింది. పెంపు ఎప్పుడో మంత్రి క్లారిటీ ఇవ్వలేదు. అతి త్వరలో అన్నారు. అది ఎప్పుడో మాత్రం చెప్పలేదు. డిసెంబర్‌లో పెంపు ఉండే అవకాశాలు లేవు. ఎందుకంటే.. మిగిలిన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఇచ్చేందుకే డబ్బు లేదు. అలాంటప్పుడు పెన్షన్ పెంపు డిసెంబర్‌లో ఉండటం కష్టమే. మరి జనవరి నుంచి ఇస్తారా అనేది చూడాలి. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది. అందువల్ల జనవరి నుంచి పెన్షన్ పెంచితే, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు అవుతుంది. పెంచకపోతే మాత్రం పెన్షన్ దారులను మోసం చేసినట్లే అవుతుంది. అందుకే.. పెంపు ఎప్పుడా అని వారు ఎదురుచూస్తున్నారు. ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే పెన్షన్లను పెంచాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారంలోకి వచ్చినా, పెన్షన్లను మాత్రం ఏప్రిల్ నుంచే పెంచింది. దాంతో ఏపీలో పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో మాత్రం పెన్షన్లను పెంచకపోవడంతో వారంతా.. పెంపు ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా పెంచితే, వారు కూడా హర్షం వ్యక్తం చేస్తారు.

# సర్వేలో సీఎం వివరాలు నమోదు

**హైదరాబాద్, నవంబర్ 28 తెలుగు వెలుగు:**



సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి వివరాలు నమోదు చేయించుకున్నారు. ఎన్యుమరేటర్‌లు, అధికారులు ఆయన వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే పురోగతిపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా కుల సర్వే పూరి

## మేనిఫెస్టోలో ప్రగల్భాలు పలికి..
# అమలుల్లో మాత్రం శూన్యం

### సక్కగా నడిచే సూళ్లన్నీ రేవంత్ పాలనలో అయోమయం

### విద్యార్థులకు పురుగులన్నం పెడుతున్న కాంగ్రెస్ సర్కార్ : హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 28 తెలుగు వెలుగు:**



ప్రతి చిన్న గ్రామానికి ప్రైమరీ స్కూల్, ప్రతి రెవెన్యూ గ్రామానికి అప్పర్ ప్రైమరీ స్కూల్, హైస్కూల్ ఏర్పాటు చేస్తామని అభయహస్తం మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రగల్భాలు పలికారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే జీరో స్కూల్ పేరిట 1,899 స్కూల్‌లు, 10 మందిలోపు విద్యార్థులు 4,314 స్కూళ్లు మొత్తం కలిపి 6,213 స్కూల్స్‌ని శాశ్వతం గా మూసి వేసే ప్రణాళికలో భాగంగానే ఆ స్కూల్లో పనిచేసే 5,741 మంది టీచర్లను బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం 7,289 కోట్లతో మన ఊరు మన బడి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సన్న బియ్యంతో పౌష్టిక ఆహారం అందించారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ సర్కారు వచ్చీ రాగానే సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం రద్దు చేయడం, మన ఊరు మన బడి ప్రోగ్రాం కొనసాగించకపోవడం, పురుగులన్నం, విషాహారంతో మధ్యాహ్న భోజనం వల్ల ప్రభుత్వ పాఠశాల పరపతి తగ్గి ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతోందని పేర్కొన్నారు. ఒక్క సంవత్సరం లోనే 6,213 ప్రభుత్వ స్కూల్స్ మూత పడే దుస్థితికి రేవంత్ సర్కారు దిగజార్చిందని మండిపడ్డారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కానికి
# ప్రభుత్వం చర్యలు

### అదనపు కలెక్టర్, ఆర్డీవో స్థాయిల్లో దరఖాస్తుల పరిష్కారం

### భూపరిపాలన విభాగం మార్గదర్శకాలు జారీ

### సర్క్యులర్ జారీచచేసిన నవీన్ మిట్టల్

**హైదరాబాద్,నవంబర్ 28తెలుగు వెలుగు**

ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో పరిష్కారం కావాల్సిన ధరణి సమస్యల కోసం సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సర్క్యులర్ జారీ చేశారు. ధరణి కమిటీ సూచనల మేరకు మార్గదర్శకాలను జారీ చేసినట్లు భూపరిపాలన విభాగం చీఫ్ కమిషనర్ వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన సీసీఎల్ఏ ఇచ్చిన సర్క్యులర్‌కు లోబడి ఈ సమస్యలను పరిష్కారం చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ స్థాయిలో మ్యూటేషన్, పట్టాదార్ పాస్ బుక్స్, నాలా కన్‌వర్షన్, పట్టాదారు పాస్ పుస్తకంలో సవరణలు తదితరాలు ఉన్నట్లు వివరించారు. అందులో పట్టాదారు పాస్ పుస్తకంలో పేరు మార్చేటప్పుడు కచ్చితంగా మార్గదర్శకాలను అనుసరించాలన్నారు.తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలన చేసి ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎమ్మార్వో దగ్గర నుంచి వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అదనపు కలెక్టర్‌కు ఆర్డీవో అప్‌లోడ్ చేయాలని సూచించారు. తహసీల్దార్, ఆర్డీవోల పరిశీలన తరువాత తనకు వచ్చిన ధరఖాస్తులను సంపూర్ణంగా పరిశీలించి ఆమోదం తెలియచేయడంకాని, తిరస్కరించడం కానీ చేయాలని స్పష్టం చేశారు.అయితే దరఖాస్తు తిరస్కరణ చేసినట్లయితే ఏ కారణం చేత చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు సంబంధించిన పెండింగ్ నాళా, డిజిటల్ సైన్ తదితర వాటిని పరిష్కారం చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సర్క్యులర్‌లో అధికారులకు సూచించారు.

## ఫుల్ మెజారిటీ వచ్చినా ఎందుకు
# సీఎంను ఎంపిక చేయడం లేదు :

మొదటి పేజీ తరువాయి

ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఇతర కూటమి నేతలు తమ ముఖ్యమంత్రిని ఎందుకు ఎంపిక చేయలేదని రౌత్ నిలదీశారు. అదేవిధంగా మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై కూడా సంజయ్ రౌత్ మండిపడ్డారు. శివసేన పేరుతో ఏక్‌నాథ్ షిండే బాలాసాహెబ్ పేరును రాజీకీయాలకు వాడుకుంటున్నారని, కానీ ఆయన పార్టీకి సంబంధించిన నిర్ణయాలు మాత్రం ఢిల్లీలో జరుగుతున్నాయని విమర్శించారు. బాలాసాహెబ్ పేరుతో నిర్ణయాలు జరగాల్సింది ఢిల్లీలో కాదని, ముంబైలో అని అన్నారు. బాలాసాహెబ్ థాకరే ఎన్నడూ బీజేపీ నేతలను కలవడం కోసం ఢిల్లీకి వెళ్లలేదని, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి నేతలే ఆయనను కలిసేందుకు ముంబైకి వచ్చేవారని చెప్పారు. అసలైన శివసైనికులుగా తామెన్నడూ ఢిల్లీకి వెళ్లి వాళ్లను (బీజేపీ నేతలను) భిక్షమడగలేదని ఎద్దేవా చేశారు.

# మీ పద్ధతి అస్సలు బాగాలేదు

మొదటి పేజీ తరువాయి

గురువారం కూడా ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఉభయసభలు రేపటికి వాయిదాపడ్డాయి. ఈ క్రమంలో పెద్దల సభను రేపటికి వాయిదా వేసే ముందు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ప్రతిపక్ష సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఛాంబర్ కేవలం చర్చలకు వేదిక కాదని, అంతకంటే ఎక్కువని, సభ ప్రతిష్ఠను దిగజార్చే చర్యలకు పూనుకోవద్దని ధన్‌కర్ మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంపై చర్చలు జరగాలని అన్నారు. పార్లమెంటరీ వివాదం ప్రజాస్వామ్యాన్ని బలహీనం చేస్తుందని అసహనం వ్యక్తం చేశారు.

# రుణమాఫీ పేరుతో పంగనామాలు

మొదటి పేజీ తరువాయి

రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబోమంటుంటే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేందుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్‌నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లేదు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి అంశాలపై తరచూ ట్వీట్లు పెట్టే కేటీఆర్.. తాజాగా మరోసారి అదే చేశారు. ఓ భారీ ట్వీట్ పెట్టారు.. అందులో.. "సిగ్గు లేదా జీడిగింజా అంటే – నల్లగున్నా నాకేం సిగ్గు అన్నదంట! రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి, లగచర్ల రైతులను జైలుపాలు చేసి, అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రైతు పండుగలా ? పండుగలు మీకు, పస్తులు రైతులకు, చెప్పింది బారానా, చేసింది చారానా, కల్లాల్లో ధాన్యం పోసి, కళ్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు. నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో, అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు" అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

# నేడు దీక్షా దివస్..

మొదటి పేజీ తరువాయి

ముషీరాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీమంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, నాంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాల ఇంచార్జిలు ఆనంద్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణా ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పిందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలోని అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రం రావాలి.. తెలంగాణ రాష్ట్రం కావాలని నినదించడం జరిగిందని గుర్తు చేశారు. అటువంటి దీక్షా దివస్‌ను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని అన్ని నియోజకవర్గాల నుండి బైక్‌లపై ర్యాలీగా బసవ తారకం హాస్పిటల్ సర్కిల్ వరకు చేరుకుంటారని, అక్కడి నుండి పాదయాత్రగా తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నట్లు చెప్పారు. తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, కేసీఆర్ ఉద్యమ నేపథ్యాన్ని వివరించేలా ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించడం జరుగుతుందని, అనంతరం సభ నిర్వహణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

## మేడారం అభివృద్ధికి
# ప్రభుత్వం చర్యలు

### ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పన

### గద్దెల ప్రాంగణం విస్తరణకు చర్యలు

### రహదారుల అభివృద్ధికి ప్రణాళిక

### రూ.17.50 కోట్లు కేటాయింపుకు అడుగులు

### గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు సుముఖత

### మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

**హైదరాబాద్,నవంబర్ 28తెలుగు వెలుగు:**

మేడారం.. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన వన దేవతల క్షేత్రం. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో వనం కిక్కిరిసిపోతుంది. ఇటీవల నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపొందిచనుంది. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించింది.

# జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో తనిఖీలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 28)

సిద్దిపేట పట్టణంలోని డబుల్ బెడ్రూం లా వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..గురుకుల పాఠశాల ఆవరణలో పాఠశాల గ్రౌండ్ ,వంటగది, బాత్రూమ్స్, వంటగది లను పరిశీలించారు.పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు ... బుష్ క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు..ఇప్పటికే 50 శాతం రెంట్ లు పూర్తి చేశామని యజమానులు భవనంలో పెండింగ్ పనులు ఏం లేకుండా చూసుకోవాలని సూచించారు.వంటశాల కి వంట చేస్తున్న సిబ్బందితో చర్చించారు..అప్పటికే వంట చేసిన అన్నం కూరలను పరిశీలించారు..ఎక్కడ లోపం లేకుండా చూసుకోవాలని మెస్ చార్జీలు - కాస్మొటిక్ చార్జీలు పెంచిందని ఆహార నాణ్యత లో లోటు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు.విద్యాబోధన ఎలా ఉందని ,ఆహారం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు..విద్యార్థులు బాగా చదువుకోవాలని ప్రభుత్వం గురుకులాలు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరుగుతుందా అని ఆరా తీశారు..రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాల్లో డీఎంహెచ్వో, డి ఆర్ డి ఓ , డిపిఓ,, స్థానిక పంచాయతీ సెక్రటరీ లతో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రతి 15 రోజులకోసారి విట్ చేయాలని ఆదేశించారు..నాణ్యమైన ఆహారంలో ఏదైనా సమస్య ఉంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు..విద్యార్థులకు విధిగా హెల్త్ చెకప్ చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు..గురుకుల పాఠశాల ప్రాంగణంలో మునగా జామ కరివేపాకు తదితర అవసరమైన చెట్లను పెంచాలని సూచించారు..తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సి, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ గురుకులాల్లో గతం కంటే మెరుగైన విధంగా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉండేలా అనేక రకాల చర్యలు తీసుకుంటుంది.ఏమైనా సమస్య ఉంటే ప్రిన్సిపల్ లు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి.ముఖ్యమంత్రి సూచన మేరకు జిల్లా కలెక్టర్లు ,అడిషనల్ కలెక్టర్ లను జిల్లా కమిటీ గా వేస్తూ నలుగురు ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ అధికారులు..మండల స్థాయిలో డీఎంహెచ్వో, డి ఆర్ డి ఓ , డిపిఓ, పంచాయతీ సెక్రటరీ లను సభ్యులుగా



వేసి కమిటీ ఏర్పాటు చేస్తున్నాం..ప్రతి 15 రోజులకు ఒకసారి సందర్శించడం నివేదిక రూపొందించడం లాంటివి చేయాలి.ఎక్కడ ఫుడ్ పాయిజన్ అవకాశమే లేకుండా అన్ని రకాలుగా శు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలిప్రభుత్వం కాస్మొటిక్ %ఆ% డైట్ చార్జీలు పెంచింది.

**ఫుడ్ మెనూ మారాలి**

ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది..పిల్లలకు ఉపాధ్యాయులు ధైర్యం ఇవ్వాలి ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురండి..రాజకీయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారు..గతంలో కిరాయిలు ఇవ్వలేక ,మెస్ చార్జీలు. ఇవ్వలేక ఇబ్బందులు పెట్టారు..భవిష్యత్ లో గ్రీన్ ఛానెల్ ద్వారా మెస్ ఛార్జీలు చెల్లిస్తాం..గురుకుల మీద పాలిటిక్స్ చేయద్దు..విద్యార్థులకు బట్టలు ,పుస్తకాలు అన్ని రకాల కిట్స్ ఇస్తున్నాం..ప్రభుత్వం మీద ఏమైనా సూచనలు చేయాలంటే చేయండి..విద్యార్థుల మీద రాజకీయం చేయద్దు..విద్యార్థి నాయకుడిగా అన్నిటి మీద కన్సర్న్ ఉంది..ఎస్సి, ఎస్టీ ,బీసీ మైనారిటీ లలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలి..

# సామాన్య భక్తులకు పెద్దపీట వేసేలా తిరుమలలో అన్ని చర్యలు చేపట్టాం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

( తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి నేత్ర దర్శనం చేసుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంత్రి కామెంట్స్ సకల జనులకు దివ్యమైన ఆశీస్సులు అందించే శ్రీ వెంకటేశ్వర స్వామి నేత్ర దర్శనం చేసుకోవడం జీవితంలో మరచిపోలేని అనుభూతి. మహద్భాగ్యం మంత్రి ఆనం రామనారాయణరెడ్డిగత ప్రభుత్వంలో దెబ్బతిన్న తిరుమల ప్రతిష్టను ఇనుమడింప చేసేందుకు తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి మంత్రి ఆనంతమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే తిరుమలలో చేపట్టిన సంస్కరణలు స్పష్టంగా కనిపిస్తున్నాయిస్వామి వారి ప్రసాదాల్లో ఉన్నత శ్రేణి నాణ్యతా ప్రమాణాలు కనిపిస్తున్నాయి మంత్రి ఆనంభక్తులందరూ కూడా స్వామివారి దర్శనం, ప్రసాదాల విషయంలో సంతృప్తి వ్యక్తం చేస్తూ తమ అభిప్రాయాలను ఫిర్యాదులపుస్తకంలోపంచుకుంటున్నారు మంత్రి ఆనంగతంలో ఫిర్యాదుల పుస్తకం కూడా కనిపించకుండా చేశారు. తాము భక్తులందరికీ కూడా ఫిర్యాదుల పుస్తకాన్ని అందుబాటులో ఉంచాం.భక్తుల సూచనలు సలహాలను స్వీకరిస్తున్నాం మంత్రి ఆనంతిరుమల ఖ్యాతిని ఇనుముడింపజేస్తూ భక్తులందరికీ కూడా సంతృప్తికర సేవలు అందించడమే ప్రధాన సంకల్పంగా. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు తిరుమలలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలి



# మీకు అండగా నేనున్నా తాడిపత్రి ని మోడల్ నియోజకవర్గం గా తీర్చిదిద్దుదాం

## ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

నేడు తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో ని పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, శాఖకు చెందిన ఇంజినీర్లు,ఎం,పి,డి,ఓ లు, ఇ,ఓ,ఆర్,డి లు, పంచాయతీ సెక్రెటరీ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ల తో పట్టణంలో ని ఎమ్మెల్యే గారి స్వగృహం నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అధికారులకు నియోజకవర్గ పరిధిలో పరిపాలన వారు ఎదురుకుంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటికి అక్కడిక్కడే పరిష్కరించారు.అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని కాబట్టి ఎమ్మెల్యే గా తాను అధికారులకు పూర్తి అండగా ఉంటానని అధికారులు నియోజకవర్గ అభివృద్ధి లో తనకు అండగా ఉండాలని కోరారు. తాడిపత్రి ని రాష్ట్రం లోనే ఒక మోడల్ నియోజకవర్గం గా తీర్చిదిద్దే లక్ష్యం తో పనిచేస్తున్న తనకి అధికారులు అందరు సహకరించాలని కోరారు. గ్రామాలలో కింది స్థాయి అధికారులు సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు తెలియచేయాలని, ఉన్నత అధికారులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను వెనువెంటనే పరిష్కారం చేస్తానని ఆయన అన్నారు. ప్రత్యేకంగా గ్రామాలలో పారిశుధ్య సమస్య ని పరిష్కరించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని జెసి అష్మిత్ రెడ్డి గారు అధికారులకు సూచించారు, అంతేకాకుండా తాగు నీటికి సంభందించి నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు పూర్తి చేయడం వలన తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయొచ్చని అన్నారు.సిబ్బంది కొరత ఉన్నచోట్ల అభివృద్ధి కి ఆటంకం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి సమస్య లు పరిష్కరించాలని కోరారు..సమావేశం తదనంతరం అధికారులకు విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది




# ఎస్సీ వర్గీకరణ వన్ మెన్ కమిషన్ వర్క్ షురూ..!!

## ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల వివరాలు ఇవ్వాలని లేఖలు

## వచ్చే నెల 4 నుంచి జిల్లాల్లో పబ్లిక్ హియరింగ్

## జనవరి 10 వరకు రిపోర్ట్ ఇచ్చేందుకు గడువు

తెలుగు వెలుగు ప్రతినిధి

హైదరాబాదు : ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన్ మెన్ జ్యుడీషియల్ కమిషన్ వర్క్ షురూ చేసింది.ఈ నెల 11న బీఆర్కే భవన్ లో కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇటీవల వర్గీకరణపై ఎస్సీ నేతలు, సంఘాలు, మేధావులు, పార్టీలు, నేతలు తమ అభిప్రాయాలను కమిషన్ కు అఫిడవిట్ల రూపంలో అందజేయాలని నోటిఫికేషన్ ఇచ్చారు.ఈ నోటిఫికేషన్ ను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డ్ లో డిస్ ప్లే చేయాలని కలెక్టర్లను కమిషన్ చైర్మన్ ఆదేశించారు. బుధవారం వరకు 15 వినతిపత్రాలు కమిషన్ కు అందాయని అధికారులు చెబుతున్నారు. వచ్చే నెల 14 వరకు గడువు ఇచ్చారు. దీంతో పాటు వచ్చే నెల 4 నుంచి జిల్లాల్లో పబ్లిక్ హియరింగ్ చేపట్టాలని చైర్మన్ నిర్ణయించారు. త్వరలో షెడ్యూల్ రిలీజ్ చేయనున్నారు.

**జనవరి 10 వరకు గడువు..**

సామాజిక, ఆర్థిక వెనుకబాటు, ప్రభుత్వ ఉద్యోగాలు, చదువులలో రిజర్వేషన్లు పొందిన వారిని గుర్తించి సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా కమిషన్ ప్రభుత్వానికి నివేదికను అందజేయనుంది. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి 60 రోజుల్లో వర్గీకరణపై నివేదిక ఇవ్వాలని కమిషన్ ను ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆదేశించింది. ఎస్సీ కోటా కింద లబ్ధి పొందిన వారు తిరిగి వారి పిల్లలు, వాళ్ల పిల్లలు లబ్ధి పొందుతున్నారని కిందిస్థాయి వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందడం లేదని ఎస్సీల్లో కొన్ని వర్గాల ప్రజలు గత కొన్నేండ్లుగా అభిప్రాయపడుతున్నారన్నారు.దీని ఆధారంగా ఎక్కువ రిజర్వేషన్లు అనుభవించిన కులాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని, వర్గీకరణ



సులభమవుతుందన్నారు. అందుబాటులో ఉన్న సమకాలీన డేటా, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణన డేటా, జనాభా గణనను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలలోని సజాతీయ ఉప-కులాల హేతుబద్ధమైన ఉప-వర్గీకరణ, రాష్ట్రంలోని ఎస్సీలలోని వివిధ ఉప సమూహాలలో వెనుకబాటుతనాన్ని గుర్తించడానికి, వినతిపత్రాలను, అధ్యయనాలను కమిషన్ పరిశీలిస్తుంది.ఎస్సీ వర్గీకరణ కోసం 2011 జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకోనున్నట్టు వర్గీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు.

**ఉద్యోగుల వివరాలివ్వాలని లేఖలు**

రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, పోలీస్, యూనివర్సిటీలు, జ్యుడీషియల్ లో 2000 ఏడాది నుంచి రిక్రూట్ అయిన, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు ఇవ్వాలని ఇటీవల చైర్మన్ షమీమ్ అక్తర్ లేఖ రాశారు. వచ్చే నెల 15 వరకు ఇందుకు గడువు విధించారు. ఏ క్యాడర్ లో జాయిన్ అయ్యారు? ఏ క్యాడర్ లో పనిచేస్తున్నారు? ఎస్సీల్లో ఏ కేటగిరీలకు చెందిన వాళ్లు? ఇలాంటి సమగ్ర వివరాలు అందజేయాలని లేఖలో స్పష్టం చేశారు. ఈ వివరాల ప్రకారం ఏ కేటగిరీ వారు ఎక్కువ ఉద్యోగాలు పొందారు? ఎవరికి అన్యాయం జరిగింది? అన్న అంశాలపై స్పష్టత వస్తుందని కమిషన్ చైర్మన్ భావిస్తున్నారు.

# గాంధీభవన్ లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షా సమావేశంలో పాల్గొన్నా

## ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 28

టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారి అధ్యక్షతన గాంధీభవన్ లో జరిగిన రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షా సమావేశంలో మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులతో కలిసి పాల్గొన్నా నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గార్లకు ఎన్నికలకు సంబంధించి పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలు,వ్యూహాలు, కార్యక్రమాల గురించి కొన్ని సలహాలు, సూచనలు చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి శ్రీమతి దీపాదాస్ మున్షీ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , శ్రీధర్ బాబు , కొండా సురేఖ , సహచర ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు..





# మత్స్యకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం.కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం..

## నీలం మధు ముదిరాజ్...

## జిన్నారం మండలం ఊట్ల గ్రామం లో మత్స్య సంఘం భవనం ప్రారంభించిన నీలం మధు..

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు )

మత్స్యకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.గురువారం జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ గారి ఆధ్వర్యంలో మత్స్య సంఘం భవన ప్రారంభోత్సవం తో పాటు సత్యనారాయణ వ్రతం, కార్తీక మాస వన భోజనాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మత్స్యకారుల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో చేపల పెంపకానికి చేప పిల్లల పంపిణీ ప్రక్రియను ప్రారంభించిందని, మత్స్యకారుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్తీక మాసం సందర్భంగా శివ కేశవులని పూజిస్తూ ఏర్పాటు చేసిన వన బోజనాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వన బోజనాలు ఐక్యతను సూచించడంతో పాటు మనషుల మధ్య స్నేహభావం పెంపొదిస్తుందని తెలిపారు. మనం ఐకమత్యంగా ముందుకు కదిలితేనే సమాజంలో మన జాతికి గుర్తింపు లభిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్,కాంగ్రెస్ నాయకులు ఎట్టయ్య, మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, గారెల మల్లేష్, మాణిక్యరావ్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేశ్,అశోక్,గణేష్,వీరేష్, పూజరి రాజు, సాయి,శ్రీశైలం,రఘు, మహిళలు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# రామగుండంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలి

## కేంద్ర సివిల్ ఏవియేషన్ మినిస్టర్ రామ్మోహన్ నాయుడు గారిని కలిసిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

రామగుండం ప్రాంతం లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు ద్వారా ఈ పారిశ్రామిక ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.రామగుండం ఏరియాలో కొత్తగా ఇండస్ట్రీస్ రావడానికి అవకాశం ఉంది త ద్వారా ఈ ప్రాంత యువతకు ఉద్యోగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి ఇప్పటికే రామగుండం లో ఎన్టీపీసీ, బసంత్ నగర్, కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ,ఆర్ ఎఫ్ సి ఎల్, గోదావరిఖనిలో సింగరేణి కోల్ మైన్స్ తొంపాటు అనేక సహజ,మానవ వనరులు అందుబాటులో ఉన్నాయిఎయిర్ పోర్ట్ ఏర్పాటు తో వీటికి సంబంధించిన కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయి రామగుండంలో ఉత్తర దక్షిణ రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది ప్రజలు స్థిరపడ్డారు.. వ్యాపారం వాణిజ్యం ఉన్నత చదువుల కోసం మెరుగైన రవాణా వ్యవస్థను కోరుకుంటున్నారు అని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.



## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ స్టాల్ ను సందర్శించిన

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

తెలుగు వెలుగు ప్రతినిధి

మహబూబ్ నగర్ భూత్పూర్ మండలం అమిస్తాపురం గ్రామంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కోలువుదీరి ఏడాది పూర్తవుతుండటం తో రైతు పండుగా ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వేదికలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధ్వర్యంలో స్టాల్ ను ఏర్పాటు చేసారు. అందులో గిడ్డంగుల కు సంబంధించిన వాటిని ఉంచారు.. ఈ స్టాల్ ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు.. ఈ కార్యక్రమంలో సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..




## హక్కుల పోరాట యోధుడు పూలే

### మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి..

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 28 )



సమాజంలోని రుగ్మతల వల్ల అన్నిరకాలుగా అణచివేత గురైన బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు జ్యోతీరావు పూలే అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం జ్యోతీరావు పూలే తెగించి పోరాడారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చేసిన కృషి ఎంతో ఉదాత్త మైనదని ఆయన పేర్కొన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన భూమిక పోషించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. దురాచారాలను రూపుమాపటానికి అహర్నిశలు కృషి చేశారని, ఎవరు ఎన్ని రకాలుగా వేధించినా లెక్క చేయక పీడిత ప్రజల కోసం సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని, అంతేకాకుండా ప్రజలను జాగృతపర్చేందుకు దీన బంధు పత్రికను వెలువరించారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. సామాజిక రుగ్మతలను పోరుకు చదువే మార్గమని భావించిన జ్యోతీరావు పూలే విద్యావ్యాప్తికి, ముఖ్యంగా బహుజనలకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని ఆయన కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ, టిడిపి పార్టీలు రజకులకు ఇచ్చిన ఎస్సీ హామీని అమలు చేయాలి -కేతూరి శివన్న

### అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి-ఎస్.రాజు..

( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 28)

రజకుల చిరకాల వాంఛ ఎస్సీ రిజర్వేషన్ కొరకు 77 సం.ల సుధీర్ఘ పోరాటాన్ని గుర్తించి కాంగ్రెస్, బీజేపీ,టిడిపి పార్టీలు ఎస్సీ రిజర్వేషన్ పై స్పందించిన సందర్భాలు ఉన్నాయి కావున ఇచ్చిన హామీని నెరవేర్చాలని కేతూరి శివన్న అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు, పట్టణ అధ్యక్షులు ఎస్.నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ ,రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు కేతూరి శివన్న, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి , జిల్లా సీనియర్ నాయకులు ఆలూరి భీమన్న హాజరయ్యారు.. ఈసందర్భంగా ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న మాట్లాడుతూ.. 2018 ఎలక్షన్ బీజేపీ మ్యానిఫెస్టోలో రజకులను ఎస్సీలో చేర్చుతామని , యువగళం పాదయాత్రలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎస్సీ జాబితాలో చేర్చుతామని లోకేష్ హామీ ఇచ్చారు,2016 డిసెంబర్ 26న ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ రజకులను ఎస్సీలో చేర్చాలని చెప్పారు కానీ నేడు వారే ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు. కేంద్రంలో బీజేపీ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ అధికారంలో ఉన్నాయి... రజకులకు ఇచ్చిన ఎస్సీ జాబితాలో చేర్చుతామన్న హామీని నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ గౌరవ అధ్యక్షులు యాదేశ్ కుమార్, ఉపాధ్యక్షులు బాలు బండారి, వర్కింగ్ ప్రెసిడెంట్ మదేలయ్య నాగేష్, సభ్యులు రాఘవేందర్, శేఖర్,సిహెచ్.నాగేష బస్వరాజు,తదితరులు పాల్గొన్నారు.




## పూలే విగ్రహ ఆధునీకీకరణకు బీసీ సంఘాల వినతిపత్రం

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 28)

బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా సూడ పరిధిలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పూలే విగ్రహం చుట్టూ పార్క్, ఐమాక్స్ లైట్లు ఆధునీకీకరణను నిధులు కేటాయించాలని సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని బీసీ సంఘాలు కోరాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సెక్రటరీ పెద్ది శ్రీధర్ రాజు, ఎన్నం ప్రకాశ్, నాగుల కనకయ్య గౌడ్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



## ముదిరాజులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్..

### బీసీ గణనతో పెరగనున్న రాజకీయ అవకాశాలు..

సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం నీలం మధు

ఐక్యతతో ముందుకు వెళితేనే గుర్తింపు : నీలం మధు ముదిరాజ్..

శంకర్ పల్లి లో ముదిరాజ్ సంక్షేమ భవనం ప్రారంభం..

పండగ సాయన్న, స్వర్గీయ కిచ్చన్నపల్లి రవీందర్ ముదిరాజ్ విగ్రహాల ఆవిష్కరణ..

హాజరైన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి..

తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరువు 2024 నవంబర్ 28.

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

గురువారం రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మున్సిపాలిటీలో ముదిరాజ్ సంక్షేమ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.


ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు పెద్దపీట వేసి ముదిరాజ్ జాతి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో కొన్ని పార్టీలు ముదిరాజులను విస్మరిస్తే కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు టికెట్లు ఇచ్చి గుర్తింపునిచ్చిందని కొనియాడారు. అసెంబ్లీలో ముదిరాజులకు అవకాశం కల్పించడమే కాకుండా స్థానిక సంస్థలలో మన ప్రాతినిధ్యం పెరిగేందుకు బీసీ కులగణనను ప్రారంభించారని గుర్తు చేశారు. బీసీ కులగనన పూర్తయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ముదిరాజుల బీసీ ల ప్రాతినిధ్యం పెరిగి రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయి అన్నారు. గత ఎన్నికల ముందు ముదిరాజులకు రాజకీయ గుర్తింపు కోసం ఐక్యంగా పోరాడిన మన జాతి బిడ్డలంతా అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఐకమత్యంతో ముందుకు కదిలితే మన హక్కులను సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. మన



గుర్తింపు సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మనమంతా మద్దతుగా నిలబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు, శంకర్పల్లి మండలాధ్యక్షుడు తలారి మైసయ్య, అందే బాబయ్య, డాక్టర్ మద్దెల సంతోష్, రావులపల్లి నారాయణ, శ్రీకాంత్,నరేష్,జంగయ్య, రాములు, మన్నే వెంకటేశ్, లింగం, స్థానిక ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం డయల్ యువర్ లాజిస్టిక్స్ ఏటీఎం:

సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-



ఉమ్మడి మెదక్ జిల్లా మెదక్ రీజియన్ లాజిస్టిక్స్ దయాల్ యువర్ ఏటీఎం తో ఉదయం 11 నుండి 12 గంటలు వరకు కార్గో మీద క్షేమంగా భద్రంగా సురక్షితంగా మీ పార్సలను పంపేందుకు కష్టమర్ కోసం మెదక్ రీజియన్ నుంచి దయాల్ యువర్ ఏటీఎం ద్వారా సూచనలు తెలియజేయగలరని ఏర్పాటు చేశారు

## ప్రజాపాలన వజ్రోత్సవాలలో సాంస్కృతసారధి కళాజాత

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 28)

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పమేలసత్పతి డిపిఆర్ఓ లక్ష్మణ్ కుమార్ సూచనతో కరీంనగర్ మండలం చింతకుంట,ఎలగందల్,ఖాజీపూర్ గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీలు గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత కరెంటు, గృహలక్ష్మి ద్వారా 500రూకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, రైతులకు రెండులక్షల లోపు రుణమాఫీ మొదలగు పతాకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలనూ పాటల రూపంలో వివరించారు కార్యక్రమంలో కళాకారులు దుర్గ మురళి,పొద్దుపొడుపు శంకరర్, కైరీ తిరుపతి,వోల్లాలవాణి,పుల్ల శ్రవణ్,గొల్లపల్లి శ్రీకాంతాచారి, చిలుమల రాధా, కంసాని ఉదయ,పంతంగిఅర్చన,గసికంటి సంధ్య,సోనీ పటేల్,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



## తృటిలో తప్పిన ప్రమాదం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని ఐ.బి సమీపంలో గురువారం ఉదయం ఫ్లెక్సీ నిర్వాహకుల నిర్లక్ష్యం వలన రహదారిలో ప్రయాణిస్తున్న వాహనదారిపై ఫ్లెక్సీ విరిగిపడిన క్రమంలో వాహనదారుడు గాయాల పాలు కాగా స్థానికులు గాయపడిన వాహనదారిని ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో భాగంగా పూర్తిగా ట్రాఫిక్ స్తంభించడం వలన డ్యూటీలో ఉన్నటువంటి ట్రాఫిక్ కానిస్టేబుల్ ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ విధంగా ఫ్లెక్సీలను మలుపుల వద్దఏర్పాటు చేయడం వలన రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు రోడ్డు కనపడకపోవడం వలన చాలాసార్లు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంగారెడ్డి పట్టణ మున్సిపల్ అధికారులు ఫ్లెక్సీలను ఎక్కడ అంటే అక్కడ ఫ్లెక్సీలను పెట్టకుండా మున్సిపల్ అధికారులు ఫ్లెక్సీ నిర్వాకులపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుచున్నారు....





### బీఆర్ఎస్ పార్టీ చేయాల్సింది దీక్ష దివాస్ కాదు..

## కేసీఆర్ దివాలా దివాస్

### -చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్

( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 28)



బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పార్టీ శ్రేణులకు దీక్ష దివాస్ చేయాలని పిలుపునిస్తున్నారని, బీఆర్ఎస్ శ్రేణులు చేయాల్సింది దీక్ష దివాస్ కాదని..కేసీఆర్ దివాలా దివాస్ అని చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. వేల కోట్లు అప్పులు చేసి..రాష్ట్ర అభివృద్ధికి కేటీఆర్, హరీష్ రావు అడ్డుపడుతున్నారన్నారు. దీక్షల పేరుతో ఇంకా తెలంగాణ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని సుదర్శన్ గౌడ్ పేర్కొన్నారు.

## రైతు పండగను విజయవంతం చేయండి..

### రాయల నాగేశ్వరరావు..రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్..

తెలుగు వెలుగు ప్రతినిధి




కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా సందర్భంగా ఈ నెల 30 న మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్ లో నిర్వహించే రైతు పండుగా ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హాజరుకానున్నారు..కావున రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు..

## మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

### సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేశారని, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కొనియాడారు ... కార్యక్రమంలో ఆర్ వెంకటేశ్వర్లు, విఠల్ ,శ్రవణ్ రెడ్డి, షకీల్ తదితరులు పాల్గొన్నారు...



# యాసంగిలో వరి నారుమడికి ప్రత్యేక శ్రద్ధ అవసరం.......

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ ప్రతాపరెడ్డి..

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి



శివ్వంపేట యాసంగి సాగులో వరి నారుమడికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ప్రతాప్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద గొట్టిముక్కుల గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థినిలతో కలిసి యాసంగి నారుమడిలో చేయాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వరినారు పోసే ముందు విత్తన శుద్ధి తప్పనిసరి అని నారుమళ్లను బురదకు దున్ని అందులో ఒక కిలో విత్తనానికి లీటర్ నీటికి ఒక గ్రాము కార్బెండజిమ్ కలిపిన ద్రవంలో 24 గంటలు నానబెట్టి తరువాత మండేకట్టిన మొలకలను నారుమడిలో చల్లుకోవాలని తెలిపారు. మొలక కట్టిన విత్తనాన్ని చల్లి వారం పాటు 6 తడులు ఇచ్చి మొక్క దశలో పలుచగా నీటిని ఉంచాలన్నారు. ఒక ఎకరం పొలం నాటు వేసుకోవడానికి సన్న రకాలు అయితే 20 కిలోలు, దొడ్డు రకాలు అయితే 25 కిలోలు ఎత్తు మడులపై చల్లుకోవాలని అన్నారు. రెండు గుంటలు నారుమడికి 2 కిలోల నత్రజని, 2 కిలోల భాస్వరం, 1 కిలో పోటాష్ ఇచ్చే ఎరువులను దుక్కిలో వేసుకోవాలన్నారు. వీటితోపాటు రెండు క్వింటాళ్ల కోళ్ల ఎరువు గాని గొర్రెల ఎరువు గాని వర్మీ కంపోస్ట్ ని వేసి కలియ దున్నుకోవాలని ఆయన సూచించారు. నారు ఆరోగ్యంగా పెరగడానికి పైపాటుగా యూరియా వేసినప్పుడు ఒక కిలో యూరియాకి రెండు గ్రాముల కార్బెండజిమ్, మంకోజేబ్ కలిపి వేసుకోవాలన్నారు. జింకులోపం నివరణకు లీటర్ నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలన్నారు. చలి సమస్యను అధిగమించడానికి రాత్రి వేళలో నీరు నిండుగా ఉంచి తెల్లవారుజామును తీసివేసి కొత్తనీరు పెట్టాలన్నారు. ఒడిపిలి గడ్డి జాతి కలుపు నివారణకు విత్తిన 15 నుండి 20 రోజులకు సైహలోఫాఫ్ - పి - బ్యూటైల్ పిచికారి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థినులు శర్వాణి, సహన, శ్రీకరి, శైలజ, రశ్మిత, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబా పూలే 134వ వర్ధంతి

## కొవ్వొత్తులతో ఘన నివాళులు....

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 28)

స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద హుజూరాబాద్ పట్టణంలో మహాత్మ జ్యోతిబా పూలే 134వ వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే కమిటీ మాజీ చైర్మన్ సందేల వెంకన్న అధ్యక్షతలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలంకరణ చేసి కొవ్వొత్తులత ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ...మొట్ట మొదటిసారిగా బాలికల అభ్యున్నతి కొరకు పాఠశాలను ప్రారంభించిన ఘనత జ్యోతిబాపూలేకు దక్కుతుందని తాను స్థాపించిన సత్యశోధన సంస్థ ద్వారా కార్మికుల కొరకు కర్షకుల కొరకు ఎన్నో పోరాటాలు చేసి తాను రచించిన గులాంగిరి ద్వారా బ్రాహ్మణ అగ్రవర్ణాల యొక్క పెత్తనాన్ని ఎదిరించడమే కాకుండా సామాన్య ప్రజలకు కావలసింది మనువాదం కాదు నీతి నిజాయితీతో ముందుకు నడిపించే మానవతావాదము కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని ఆనాడే నొక్కి చెప్పినటువంటి మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని తెలిపినారు... కార్యక్రమంలో మేకల మొగిలయ్య, బత్తుల మనోజ్, రామ్సారయ్య, బి. వెంకట్ రెడ్డి, పసుల స్వామి, రామ్,రాజేశ్వర్, న్యాయవాది, తిరుపతి చిలుకామారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 14 న జాతీయ "లోక్ అదాలత్" నిర్వహణ.

కక్షి దారులు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

జమ్మికుంట (టౌన్) సిఐ వరంగంటి రవి..

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 28 )



తెలంగాణ రాష్ట్రం లోని అన్ని కోర్టుల ప్రాంగణంలో డిసెంబర్ 14 న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. దీనిలో భాగంగా హుజురాబాద్ కోర్టులో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట (టౌన్) సిఐ వరంగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు...సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ప్రామీసరి నోటు కేసులు, వైవాహిక విభేదాలు, ఆస్తి విభజన వివాధాలు, భూ వివాదాలు,మోటార్ కేసులు, ఇతరత్రా పెండింగ్ కేసులను సామరస్యంగా పరిష్కరించేందుకు కక్షి దారులు ఈ జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని కోరారు. రాజీ మార్గమే రాజ మార్గం అని తెలిపారు.

# తడ్కల్ ను మండలంగా ఏర్పాటు చేయాలి

బీజేపీ యువనాయకుడు రాజ్ కుమార్

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి నవంబర్ 28



నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జహీరాబాద్ ఎంపీ,సురేష్ కుమార్ శెట్కార్ గారిని మరియు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గార్లకు తడ్కల్ గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకుడు రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం తడ్కల్ మండలం ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేశారు. కానీ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మేము మండలం ఏర్పాటు చేస్తామన్నారు. కావున ఎన్నికల్లో ఇచ్చిన హామీని తడ్కల్ గ్రామాన్ని వెంటనే మండలముగా ప్రటించాలని తడ్కల్ మండల సాధన సమితి సభ్యులు రాజ్ కుమార్ ప్రభుత్వానికి కోరారు

# శివంపేట నూతన ఎస్సై మధుకర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్

కాంగ్రెస్ పార్టీ నాయకులు

మెదక్ తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి

శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన ఎస్సై మధుకర్ రెడ్డి గారిని శివంపేట మండల పార్టీ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజయడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ బ్లక్ వైస్ ప్రసడెంట్ బాసంపాలి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యషుడు మంతురి రమేష్ చెంది మాజీ సర్పంచ్ నారాయణ మాజీ ఎంపీటీసీ జంగం వెంకటేష్ కామలయ్యగారి సత్యనారాయణ కామలయ్యగారి వెంకటేష్ ముద్దగాల్ నర్సిములు గ్రామ అధ్యక్షులు హన్మంత్ రెడ్డి గేమసింగ్ నాయక్ గన్య నాయక్ బద్దు నాయక్ అజీజ్ .కొత్తపేట సారా శివ రామ గౌడ్ఉపసర్పంచ్ లచ్చులు చింతకుంట శ్రీశైలం ముదిరాజ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరెంటు షాక్ తో మృతి

తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 28



ముత్యాలగూడెం గ్రామం లో అక్రమంగా విద్యుత్ వాడి చేపలవేట చేసే క్రమంలో విధ్యుదాగాతం తో వ్యక్తి మృతి అన్నదికారకంగా నిర్వహిస్తున్న చేపల చెరువు లో విద్యుత్ షాక్ తో పోలంపల్లి. లక్ష్మినారాయణ అనే వ్యక్తి మృతి. గ్రామంలో సాగు చేస్తున్న చేపలకు కూడా చికెన్ వ్యర్థాలతో వాటికి మేత వేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఫిషరీస్, విద్యుత్ అధికారుల మీద తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# భవిష్యత్తు తరాలు చరిత్రను మరచిపోకుండా చూడాలి

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్..

( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 28)



తెలంగాణ జాతిపిత గా పిలవబడుతున్న కెసిఆర్ చేసిన త్యాగాలు, పోరాటాలు, రాష్ట్ర సాధన భవిష్యత్తు తరాలు చరిత్రను మర్చిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తపై ఉందని మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. గురువారం ఆయన రాజపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న దీక్ష దివస్ కార్యక్రమానికి తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో రాజపేట మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జరిగె ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరుమలేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గంటల వ్యవధిలో బంగారు ఆభరణాల బ్యాగును రికవరీ..!

బాధిత మహిళకు అప్పగించిన గంగాధర ఎస్సై: సిబ్బంది.

అభినందించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి...

( తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్ 28)

కరీంనగర్ గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన హీనా పర్విన్ 30 గడిచిన బుధవారంనాడు తన తల్లితో కలిసి కరీంనగర్ నుండి ఆటో రిక్షా ఎక్కి లక్ష్మీదేవిపల్లికి బయల్దేరారు. ఇంటి దగ్గర దిగిపోయారు. బాధితురాలైన పర్విన్ కాసేపటికే తన హ్యాండ్ బ్యాగు తప్పిపోయిందని గుర్తించి హుటాహుటిన గంగాధర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పదించిన ఎస్సై నరేందర్ రెడ్డి సిబ్బందిని అప్రమత్తం చేసారు. గాలింపు ప్రారంభించారు,అదేవిధంగా సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు సిబ్బంది సహాయంతో గంటల వ్యవధిలో బాధితురాలు ప్రయాణించిన ఆటో ను గుర్తించిన పోలీసులు ఆమె బ్యాగును, అందులో 10 తులాల బంగారాన్ని గుర్తించిన పోలీసులు బాధితురాలికి బుధవారంనాడు అందించారు. 10 తులాల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగు అందులో మొబైల్ ఫోన్ ను గుర్తించి బాధితురాలికి అందించుటలో కృషి చేసినందుకు ఎస్సై నరేందర్ రెడ్డి , హెడ్ కానిస్టేబుల్ రాజయ్య , కృష్ణా రెడ్డి , కానిస్టేబుల్ మాణిక్యరెడ్డి ప్రదీప్ లను గురువారం నాడు కమిషనరేట్ కార్యాలయం నందు పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి , రివార్డ్ లతో పాటు ప్రశంసాపత్రాలు అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు.





# మాలల సింహగర్జనకు తరలి వెళ్తున్న కార్యకర్తలకు ఆహారం, వాటర్ బాటిల్స్ అందజేస్తాం

మాల మహానాడు రాష్ట్ర నాయకులు బీచేపూరి నరసింహ

( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 28)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో నరసింహ మాట్లాడుతూ.. తన వంతు జాతికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి నల్లగొండ మాల మహానాడు కార్యకర్తలకు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం జాతీయ రహదారి పక్కన విలేజ్ ఆహారం ఎదురుగా మైదాన ప్రాంతంలో ఆహారపు పొట్లాలు వాటర్ బాటిల్స్ అందిస్తున్నట్టు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి విరుద్ధమని తెలిపారు. 341 ఆర్టికల్ రద్దు చేసే అధికారం సుప్రీంకోర్టు లేదని పార్లమెంటు ఉభయ సభలో చట్టం చేసిన తర్వాత జనాభా ప్రాతిపదికన,జనగణన చేసిన తర్వాతనే వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మాలలపై జరుగుతున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి మాలల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సభ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు లక్షలాదిగా తరలి వచ్చి మాలల సింహ గర్జనను విజయవంతం చేసి రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగించాలని పిలుపునిచ్చారు. వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో మాలలు ఏకతాటిపై వచ్చారని తెలిపారు. సింహ గర్జన తో హైదరాబాద్ నీలిమయం అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎడ్ల లింగస్వామి, యనమల్ల నాగరాజు, ఆవుల గణేష్, కట్టా శంకర్, సరిపెల్లి యాదయ్య, సాతిరి రమేష్, వల్లబోతు భాస్కర్, సాతిరి సత్యం, సుంకరి హరినాథ్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా గేమ్ సింగ్ నాయక్ జన్మదిన వేడుకలు...

గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పుట్టినరోజు వేడుకలు..

శాలువాలతో ఘనంగా సన్మానించిన నాయకులు..

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన నాయకులు, తాళ్లపల్లి తాండకు చెందిన ధనావత్ గేమ్ సింగ్ నాయక్ జన్మదిన వేడుకలు గిరిజన సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు సూర్యం చౌహన్, బానోత్ విజయ్ సింగ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన శివ్వంపేటలో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న గేమ్ సింగ్ నాయక్ ను విజయ్ సింగ్, సూర్యం చౌహన్ ఆధ్వర్యంలోని గిరిజన నాయకులు బర్త్ డే కేకు కట్ చేయించి, శాలువాలతో ఘనంగా సన్మానించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భగవంతుని చల్లని దీవెనలతో గేమ్ సింగ్ నాయక్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు విజయ్ సింగ్ అన్నారు. ఈకార్యక్రమంలో మండల గిరిజన నాయకులు ధనావత్ గన్య నాయక్, ఫూల్ సింగ్ నాయక్, మదన్ లాల్ నాయక్, హీరాసింగ్ నాయక్, బద్దు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే నీ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కదలాలి.మంత్రి పొన్నం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

చిగురు మామిడి మండలం సుంధరగిరి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,కరీంనగర్,సిద్దిపేట కలెక్టర్లు పమేలా సత్పతి,మను చౌదరి ,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, ఇతర ముఖ్య నేతలు..ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..సంఘా సంస్కర్త ,మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వారికి నా నివాళులు.సమాజంలో అందరూ చదువుకోవాలనే ఆలోచన ఉన్న వ్యక్తి పులే.తల్లిదండ్రులు ఒక పూట తినకున్న మీ పిల్లలను మంచిగా చదివిపించాలి.అప్పుడే ఆ కుటుంబం అన్ని విధాలుగా మంచిగా ఉంటుంది.తెలివి ఎవరికి సొంతం కాదు.జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మనమంతా ఒక ప్రతిజ్ఞ తీసుకోవాలి.మనం ఏం పని చేసిన మన ధర్మాన్ని నెరవేర్చాలి.జ్యోతిరావు పూలే నీ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కదలాలి.చదువు జ్ఞానాన్ని చదువు కుటుంబ ప్రగతిని మన వ్యవస్థకు బాగుంటది అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి..సమయానికి తినాలి ఇంటి పరిసరాల్లో అవసరానికి ఉపయోగపడే మొక్కలు నాటాలి..అందరిలో మార్పు రావాలి ఆయన తెచ్చిన సంస్కరణల వల్లే ఆయన విగ్రహాన్ని పెట్టుకున్నాం..వారి ఆలోచన విధానం ముందుకు తీసుకోవాలి అన్నారు.



## మేనల్లుడు పుట్టినరోజు వేడుక ఘనంగా జరిపించిన మేనమామలు రవి కుమార్ వంశీ

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామం ప్రకాష్ నగర్ కాలనీలో చింతలచెరువు భాగ్యరాజు రత్నకుమారి ముద్దుల కొడుకు చింతలచెరువు కళ్యాణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పెద్ద మేనమామ రవికుమార్ చిన్న మేనమామ వంశి ఆధ్వర్యంలో ఇరువురు మేనమామలు కలిసి అంగరంగ వైభవంగా పుట్టినరోజు వేడుక నిర్వహించి పాస్టర్ సరిహద్దుల సువర్ణ కుమార్ తో ప్రత్యేక ప్రార్థనలు జరిపించి కేక్ కటింగ్ కూడా వారి చేతుల మీదుగా నిర్వహించారు కేక్ కటింగ్ తదనంతరం మేనమామలు మాట్లాడుతూ ఈరోజు మా పెద్ద అక్క రత్నకుమారి మా పెద్ద బావ భాగ్యరాజు, ముద్దుల కొడుకు మా మేనల్లుడు కళ్యాణ్ కుమార్ పుట్టినరోజు వేడుక మా చేతుల మీదగా మేము జరిపించటం మాకు ఎంతో సంతోషంగా మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది ఎందుకంటే భాగ్యరాజు కొడుకు కళ్యాణ్ అని అనేకంటే కళ్యాణ్ తండ్రి భాగ్యరాజు అనే స్థాయికి ఎదిగాడు మా మేనల్లుడు కళ్యాణ్ కుమార్ మాకు ఇంతకంటే సంతోషం ఏముంటుంది కళ్యాణ్ నీవు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మీ అమ్మ మీ నాన్న ఆశీస్సులతో మేనమామలుగా మా ఆశీస్సులు తో పాటు ఆ దేవుని ఆశీస్సులు నీకు ఎల్లవేళలా ఉండాలని ఉంటాయని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు మేనమామలు రవికుమార్ వంశీ..



## సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యంముదిరాజులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్..

బీసీ గణనతో పెరగనున్న రాజకీయ అవకాశాలు..

ఐక్యతతో ముందుకు వెళితేనే గుర్తింపు : నీలం మధు ముదిరాజ్..

శంకర్ పల్లి లో ముదిరాజ్ సంక్షేమ భవనం ప్రారంభం..

పండగ సాయన్న, స్వర్గీయ కిచ్చన్నపల్లి రవీందర్ ముదిరాజ్ విగ్రహాల ఆవిష్కరణ..

హాజరైన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి..

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.గురువారం రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మున్సిపాలిటీలో ముదిరాజ్ సంక్షేమ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు పెద్దపీట వేసి ముదిరాజ్ జాతి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో కొన్ని పార్టీలు ముదిరాజులను విస్మరిస్తే కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు టికెట్లు ఇచ్చి గుర్తింపునిచ్చిందని కొనియాడారు. అసెంబ్లీలో ముదిరాజులకు అవకాశం కల్పించడమే కాకుండా స్థానిక సంస్థలలో మన ప్రాతినిధ్యం పెరిగేందుకు బీసీ కులగణనను ప్రారంభించారని గుర్తు చేశారు. బీసీ కులగనన పూర్తయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ముదిరాజుల బీసీ ల ప్రాతినిధ్యం పెరిగి రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయి అన్నారు. గత ఎన్నికల ముందు ముదిరాజులకు రాజకీయ గుర్తింపు కోసం ఐక్యంగా పోరాడిన మన జాతి బిడ్డలంతా అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఐకమత్యంతో ముందుకు కదిలితే మన హక్కులను సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. మన గుర్తింపు సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మనమంతా మద్దతుగా నిలబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు, శంకర్పల్లి మండలాధ్యక్షుడు తలారి మైసయ్య, అందే బాబయ్య, డాక్టర్ మద్దెల సంతోష్, రావులపల్లి నారాయణ, శ్రీకాంత్,నరేష్,జంగయ్య, రాములు, మన్నే వెంకటేశ్, లింగం, స్థానిక ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనం బాగాలేదని పి డి ఎస్ యూ కమిటీ ఆధ్వర్యంలో

# భోజన ప్లేట్స్ తో ధర్నా

మెనూ ప్రకారం పెట్టకుండా?

సొరకాయ కూర అంటూ నీళ్ల చారుతో అన్నం? మాకు ఇ అన్నం వద్దు అంటూ ధర్నా కి దిగిన విద్యార్థులు

పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం నగరం లోని యన్. ఎస్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నీళ్లతోచారు కూడిన సొరకాయ కూర ఉడకని కూరగాయలతో వడ్డించారని పిల్లలు తినేందుకు ఇష్టపడకపోవడంతో పాటు మాకు ఇ అన్నం వద్దు అంటూ ప్రోగ్రెస్సివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీపి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ బృందంమరియు విద్యార్థులు యన్. ఎస్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నీళ్లతోచారు కూడిన సొరకాయ పిల్లలకు పెట్టాడాన్ని నిరసిస్తూ పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భోజనం అన్నం ప్లేట్స్ తో పెద్ద ఎత్తున్న 2గంటల పాటు ధర్నా చేయడం జరిగిందిని స్పందించి న జిల్లా విద్యాశాఖ అధికారి సోమా శేఖర్ శర్మ స్కూల్ దగ్గర కి వచ్చి పిల్లలకు మరల భోజనం పెట్టించి ఖమ్మం జిల్లా లో ఉన్న ఏజాన్సీ ల పై చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడం తో మధ్యాహ్న భోజనం లో నెలకొన్న సమస్య లను వినతిపత్రం జిల్లా విద్యాశాఖ అధికారికి ఇచ్చి ధర్నా కార్యక్రమం విరమించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పాల్గోని మాట్లాడుతూ..ప్రభుత్వ బడి పిల్లలకు అందాల్సిన ఆహారం ఇదేనా..? అని తెలంగాణ సీఎంవోను డీమాండ్ చేశారు.అదే జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఏమ్మెల్యే, ఎంపీ, మంత్రుల కాని వారి పిల్లలు,కాని ఇ భోజనం తింటారా?ప్రశ్నించారు.నేడు ఖమ్మం నగరం లో ప్రభుత్వ పాఠశాలలో ఏజాన్సీ ద్యారా జిల్లా కేంద్రం గా ఉన్న ప్రభుత్వ పాఠశాలకు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు!కాని నాసిరకమైన ఉడికి ఉడకని ఆహారం తో విద్యార్థుల ప్రాణాలు పోతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.పరివేక్షణ చేయాల్సిన జిల్లా అధికారులు విద్యార్థులు కడుపు



నొప్పి, వామథింగ్స్ తో బాధ పడుతున్న పట్టించు కోవడం లేదన్నారు.పాఠశాల విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బ్రేక్ ఫాస్ట్ స్కీంను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కారణం లేకుండానే రద్దు చేసిందన్నారు. ఇప్పుడు పిల్లలకు సరైన భోజనం దొరకడం లేదన్న వార్తలను చూస్తుంటే భయంకరంగా ఉందిని . పాఠశాలల్లో పెడుతున్న భోజనంపై వీలైనంత త్వరగా సమీక్షించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.

తక్షణమే జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి ఎజాన్సీ విధానం రద్దు చేసి, ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలను జిల్లా అధికారులు రెగ్యులర్ గా పర్వేక్షణ చేసే విదంగా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తాం అన్నారు..ఈ కార్యక్రమం లో విద్యార్థులు,సాయి, అనిల్, అఖిల్, సంతోష్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి .

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి చేయడం జరిగినది ఈ కార్యక్రమము ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చందా రామాంజనేయులు అధ్యక్షతన జరిగినది ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా ఎంఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ మాదిగ పెద్దపప్పూరు మండల సిపిఐ కార్యదర్శి చింతా పురుషోత్తం పెద్దపప్పూరు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు పసల కంబగిరి మాదిగ హాజరై వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారు సామాజిక మార్పు కోసం సమానత్వం కోసం బ్రాహ్మణ భావజాలానికి వ్యతిరేకంగా తన జీవితమంతా పోరాటం చేసిన యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే గారి 134వ వర్ధంతి సభను జయప్రదం చేసినందుకు ఎమ్మార్పీఎస్ ప్రజా సంఘాలు మహాజన సంఘాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి లో ఉన్నటువంటి నిరుపేదలు రజకులు వైద్య సంఘం ఓసీ సంక్షేమ సంఘం ఉపాధి కార్మికులు చేనేత కార్మికులు వ్యవసాయ కూలీలు అందరూ పాల్గొని జయప్రదం చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం జిల్లా మాదిగ దండోరా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టీ ఆదినారాయణ పెద్దపప్పూరు మండల సిపిఐ కార్యదర్శి చింతా పురుషోత్తం పెద్దపప్పూరు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు పసల కంబగిరి మాదిగ వడ్డే సంఘం మండల నాయకుడు రామాంజనేయులు రజక సంఘం మండల నాయకుడు నారాయణస్వామి ఓసి సంక్షేమ సంఘం మండల నాయకుడు పిండి మిషన్ నాగిరెడ్డి వాల్మీకి సంఘం మండల నాయకుడ టీ ఈశ్వరయ్య మహబూబ్ బాషా నేత కార్మిక సంఘం రాజా వడ్డె సంఘం బుజ్జి ఎమ్మార్పీఎస్ సోనాపల్లి పెద్ద వీరయ్య మాదిగ రామాంజనేయులు మాదిగ రామకృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు



## పేద ప్రజల అభ్యున్నతే కొండా దంపతుల లక్ష్యం

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

**( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 28)**

వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి క్యాంపు కార్యాలయానికి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వస్తున్న సందర్భంలో వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండ ఈరోజు నుంచి మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని కొండా మురళీధర్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ప్రజాసమస్యలు తెలుసుకొని అక్కడికక్కడ పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీమతి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు..



## గుర్తు తెలియని మగవ్యక్తి మృతి

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**



పోతిరెడ్డి పల్లి చౌరస్తా సమీపంలోని నందిని టిఫిన్ సెంటర్ వద్ద ఒకగుర్తు తెలియని మగవ్యక్తి వయస్సు సుమారు 35 సం. రల నుండి 40 సం.రల ఉండి హెూటల్ల వద్ద అడుక్కొని, బిక్షాటన చేయుచు తిరుగుతూ తేది 27/28-11-2024 నాటి మధ్యరాత్రి పడుకొన్న వద్దనే చనిపోయినాడు అతను సన్నగా చామనచాయ రంగు కలిగి నల్లని తలవెంట్రుకలు కలవు, గుండ్రని మొఖం కలిగి ఒంటిపై బూడిదరంగు మాసిన ప్యాంటు, పసుపు రంగు మరియు నల్లని గీతల తెరికాట్ ఫుల్ షర్ట్ కలదు. అతని శవమును సంగారెడ్డి ప్రభుత్వ మార్చురి లో భద్రపరిచ నైనది. ఎవరైన గుర్తు పట్టినచో సంగారెడ్డి రూరల్ %ూనా ఎవశ్రీశ్రీ% నేం. 8712656746, 8712656719 నంబర్లకు సమాచారం తెలుపగలరు.

## భవితలో పూలే చిత్రపటానికి నివాళులు.

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

గురువారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అంటరానితనం మూఢనమ్మకాలు బాల్య వివాహాలు సమస్యలపై పోరాడిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. కుల వ్యవస్థ మహిళల పట్ల వివక్ష నిర్మూలనకు ఆయన కృషి చేశారన్నారు భారతదేశంలో మహిళల విద్యకు మార్గదర్శకులుగా నిలిచిన ఘనత పూలేదన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు లెక్చరర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పూనం రమేష్ అరెస్టును ఖండించండి

న్యూడెమోక్రసీ దళ కమాండర్ పూనెం రమేష్ అన్న అరెస్టును ఖండించండి బేసరతుగా విడుదల చేయాలి

అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనెం రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలి

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్

**తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 28**



సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనెం రమేష్ అన్న అనారోగ్యంతో ఇల్లందు మండలం మర్రిగూడెం పంచాయితీ ఎల్లాపురం గ్రామంలో ఇంటి వద్ద ఉండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కామ్రేడ్ పూనెం రమేష్ అన్న కు ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజల కోసం పనిచేసే విప్లవకారుల పైన ప్రభుత్వం చేస్తున్న అక్రమ నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రజల పోరాడాలన్నారు. ఆదివాసీలు, గిరిజనులు, ప్రజల ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం ప్రజలందరూ కృషి చేయాలని కోరుతున్నాం . సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఈ ప్రాంతంలో అనేక ప్రజా సమస్యల పైన, రైతాంగ సమస్యల పైన అనేక పోరాటాలను కొనసాగించిందన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పైన, పార్టీ నాయకత్వం పైన ప్రభుత్వాలు, పాలకులు అక్రమ నిర్బంధాన్ని ప్రజలు, మేధావులు ఖండించాలని కోరుతున్నాం. ఇట్లు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చెయ్యలేదు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తిరుమలాయపాలెం -12000 జీవనభృతి, కొత్త పెన్షన్లు, ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు. కేంద్ర ప్రభుత్వం 5,00,000 ఇవ్వాలని,, కొత్త రేషన్ కార్డులు, మంజూరు చేయాలని కోరుతూ. ఈరోజు తిరుమలాయపాలెం మండల తాసిల్దార్ పీవీ రామకృష్ణ గారికి వినతి పత్రం ఇచ్చిన అనంతరం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య. జిల్లా అధ్యక్షులు రేపాకల శివలింగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి కావస్తున్న 202 3 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని ఈ క్రింది విధంగా డిమాండ్ చేస్తున్నాం. 1) వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి. 2) కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలి. 3) 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడెంటి కార్డులు ఇచ్చి నెలకు 10000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి. 4) ఇండ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ ఐదు లక్షలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐదు లక్షలు మొత్తం పది లక్షల రూపాయలు ఇవ్వాలి 5) వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య, వైద్యం, ఉచితంగా అందించాలి. 6) రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీ ప్రకారంగా 12000 రూపాయల జీవన భృతి వెంటనే ఇవ్వాలి. 7) వ్యవసాయ కూలీలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతులకు ఇచ్చే విధంగా ప్రమాద జీవిత బీమా వర్తింప చేయాలి. 8) ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని వ్యాధులకు ఉచితంగా వైద్యం అందించాలి. 9) వ్యవసాయ కార్మికుల పిల్లలకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలి. 10) వికలాంగులకు,బోదకాలు (ఫైలేరియా) వ్యాధిగ్రస్తులకు నెలకు పదివేల రూపాయలు తో పాటు ఉచితంగా మందులు సరఫరా చేయాలి. 11) ఉపాధి హామీ పనిలో ప్రమాదం జరిగితే ప్రభుత్వ వైద్యం అందించాలి. ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆసరాగా ఉండాలి. 12) ఉపాధి హామీ కూలీలకు పార. గడ్డపార. బొచ్చెలు. టెంట్లు. ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలి. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు ఇవ్వాలి పై డిమాండ్లన్నింటినీ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ. ఈ



కార్యక్రమంలో ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. సోమనపల్లి వెంకటేశ్వర్లు. పోతగంటి సతీష్. తోకల సీతారాములు. కోతుల కిషన్. బొర్రాజు పార్వతమ్మ. పులిపలుపుల వెంకటమ్మ. బుర్ర విజయ. గోపగాని మమత. తిమ్మిడి రజిత. గొర్రెపాటి వీరయ్య. దారమళ్ళ వెంకన్న. గొర్రెపాటి రామచంద్రు. గొర్రెపాటి నాగమ్మ. తదితరులు ఇట్లు సోమనపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షులుఅఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (%ూ×ూఖమీూ% ) తిరుమలాయపాలెం మండల కమిటీ. ఫోటోలు ఉన్నవి

# బోదకాలు(ఫైలేరియా) బాధితులకు 10,000 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి.

## ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు.

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో బోదకాలు (ఫైలేరియా) వ్యాధిగ్రస్తులు చాలామందికి పెన్షన్లు రావట్లేదని వారందరికీ పెన్షన్ వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకే ఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిల్వర్ సాహెబ్ గారికి వినతిపత్రం ఇచ్చి ఈ విధంగా మాట్లాడుతూ బోదకాలు ఫైలేరియా బాధితులకు ఉచితంగా మందులు, దోమతెరలు, వికలాంగులుగా గుర్తించి సదరం సర్టిఫికెట్లు ఇవ్వాలని. పరీక్షలు, దోమలు కుట్టకుండా పుట్టకుండా చేయాలని. తిరుమలాయపాలెం మండలంలో ఆసరా పెన్షన్లు రాని వృద్ధులు, వికలాంగులు. ఒంటరి మహిళలు. గీత, చేనేత, వ్యవసాయ కార్మికులకు పదివేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. బోదకాలు బాధితులతో పాటు ఇతర పెన్షన్ దారులకు అందరికీ పెన్షన్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని. లేనియెడల ప్రజా పోరాటాలు చేస్తామని తిమ్మిడి హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్




చేశారు. ఈ కార్యక్రమంలో బోదకాలు బాధితులు బొర్రాజు పార్వతమ్మ. పేర్ల సౌనమ్మ. గొర్రెపాటి నాగమ్మ. దారముల వెంకన్న. బొల్లం పిచ్చమ్మ. బల్లం విజయ. గొర్రెపాటి వీరయ్య. గొర్రెపాటి రామచంద్రు. తిమ్మిడి రఘుబాబు. జిల్లా నాగమణి. తిమ్మిడి రజిత. గొర్రెపాటి ధనమ్మ. పులి పల్పుల వెంకటమ్మ. బుర్ర విజయ తదితరులు. ఇట్లు తిమ్మిడి హనుమంతరావు ప్రధాన కార్యదర్శి. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా కమిటీ. ఫోటోలు ఉన్నవి

# ఎంపీ వద్దిరాజు ఖమ్మంలో యాగశాల సందర్శన, ప్రత్యేక పూజలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం మమత రోడ్డులో ఏస్బీఐటీ సమీపాన సహస్ర చండీ సహిత మహా రుద్ర యాగశాలను సందర్శించి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశ్రీశ్రీ బండ్లమాంబ రాజమాత ఆశీస్సులతో సహస్ర చండీ సహిత వారాహి, ప్రత్యంగిరా,బగళా,శ్రీవిద్యా పూర్వక మహా రుద్రయాగం జరుగుతున్నది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గురువారం యాగశాలను సందర్శించి హెూమ గుండాలకు భక్తిప్రపత్తులతో నమస్కరించారు. ఎంపీ రవిచంద్ర తన మరియు తన కూతురు-అల్లుడు డాక్టర్ గంగుల గంగాభవాని -గంగుల సందీప్ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు,వేద పండితుల ఆశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# సిర్పూర్ (యూ) మహాగాం సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరి మృతి

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 28**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ) మండలం మహాగాం గ్రామం సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. గురువారం మధ్యాహ్నము రెండు గంటల సమయం లో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని పిట్టగూడా గ్రామానికి చెందిన మరప లింగు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి, వారిని చికిత్స నిమిత్తం అదిలాబాదులోని రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. దీనిపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అని పోలీసులు తెలిపారు.



# నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ

- గ్రంథాలయంలో నెల రోజులపాటు మధ్యాహ్న భోజనం అందిస్తానని వెల్లడి
- యువత కోసం స్వచ్ఛందంగా కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి
- వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తా..
- నిజామాబాద్ లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**( తెలుగు తెలుగు ప్రతినిధి నవంబర్ 28)**

వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేసినట్టు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు.. రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు... ఈ సందర్భంగా పలు పాఠశాలల ఉపాధ్యాయులతో, అధ్యాపకులతో పట్టభద్రులతో సమావేశం నిర్వహించి ఓటు నమోదు ప అవగాహన కల్పించారు... చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిజామాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నెలరోజుల పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తానని వెల్లడించారు.. పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పేర్కొన్నారు..యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు...తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని అ అన్నారు...తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు..గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు... విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు.. ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 317 జీవో తో ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.. వారి స్థానికతను ఆధారంగా తీసుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు,.ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు... ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని.. ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులతో పాటు కనీసం ఇంటికొస్తే కనీసం పలకరించే మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు... ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వం నుండి రావలసిన నిధుల బకాయిలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.... ప్రభుత్వ ఉద్యోగుల యొక్క డిఏల మంజూరికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు..




# కేశవపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శన

## కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి...

**( తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్ 28 )**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించాబడిన విధుల గురించి తెలుసుకున్నారు. వివిధ నేరాల్లో పట్టుబడి పోలీసు స్టేషన్ ఆధీనంలో ఉన్న వాహనాల గురించి అడిగి,వాటిని తొలగించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా మరియు ప్రజల తరుచూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట ఆడేవారిని గుర్తించి పట్టుకోవడం వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి వెంకట్, కేశవపట్నం పోలీస్ స్టేషన్ ఎస్సై రవి లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# నేషనల్ లెవెల్ పెన్కాక్ సైలట్ మార్షల్ ఆర్ట్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన .

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు

**రాయికల్. తెలుగు వెలుగు. ప్రతినిధి.నవంబర్. 28.**

రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఈ నెల 16,17,18 తేదీలలో . జమ్మూ అండ్ కాశ్మీర్ లో జరిగిన నేషనల్ లెవెల్ పెన్కాక్ సైలట్ మార్షల్ ఆర్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు జె.రుద్వేద్ %o/శీ% వేణుగోపాలరావు రాయికల్, పి కృష్ణ %o/శీ% రాజు మైతాపూర్ సిల్వర్ మెడల్ మరియు బి రుత్విక్ %o/శీ% సతీష్ రాయికల్ బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు, కరాటే మాస్టర్లు కనుక ప్రభాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# చేతి వృత్తుల వారికి వరం లాంటిది పీఎం విశ్వకర్మ యోజన.

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 28 )**

దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చేతి, కుల వారికి, కళాకారులకు విశ్వకర్మ యోజన పథకం గొప్పవరం లాంటిదని డాటా ప్రో శిక్షణ కేంద్ర నిర్వాహకులు అన్నారు. కరీంనగర్ పట్టణ ఏడో డివిజన్ బిజెపి నేత తోట సాగర్ ఆధ్వర్యంలో గురువారం రోజున విశ్వకర్మ యోజన అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న దాటా ప్రో మేనేజర్ మాట్లాడుతూ సాంప్రదాయ వృత్తులు చేసే, చేతివృత్తుల్లో పనిచేసే వెనుకబడిన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం పి.ఎం విశ్వకర్మ యోజన పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ పథకంతో అనేక ఉన్నాయన్నారు. గురు శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి సాంప్రదాయ పనిముట్లను, చేతులను ఉపయోగించి పనిచేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. చేతి పనులవారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం వారిని దేశీయ గ్లోబల్ మార్కెట్ తో అనుసానిందించడం ఈ పథకం యొక్క మరొక ఉద్దేశమన్నారు. ముఖ్యంగా ఇందులో తొలత 18 సాంప్రదాయ వృత్తుల కు ఈ స్కీం ప్రయోజనాలు అందుతున్నాయని, అందులో వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పనిచేసేవారు, చెప్పులు తయారు చేసేవారు, తాపీ మేస్త్రీలు, బుట్టలు, చాపలు, చీపిర్లు, కాళ్లు అల్లేవారు, సాంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు తయారు చేసేవారు, లాండ్రీ, టైలర్, చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసేవారు ఉన్నారని తెలిపారు. ఈ వృత్తుల వారికి బేసిక్ అడ్వాన్స్ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ట్రైన్లకు రోజువారిరూ .500ఆర్థిక సాయం అందుతుందని, పారిశ్రామిక పనిముట్ల కోసం అవసరమైన వారికి రూ .15000ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అలాగే పిఎం విశ్వకర్మ సర్టిఫికెట్ తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని తొలివిడత రూపాయలు లక్ష వరకు, రెండో విడత రెండు లక్షల రుణం అందిస్తారని, దీనికి కేవలం 5% వడ్డీ వసూలు చేస్తారని వివరించారు. ఇంతటి గొప్ప పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఈ శ్రమ్, ఆయుష్మాన్ భారత్ పథకాలపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.



## పాఠశాలల "తనిఖీ- పర్యవేక్షణ" లో ఎంఈఓ మధ్యాహ్న భోజనం "మెనూ" అమలు పరచాలి.

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 28)**

జమ్మికుంట మండలం ఇన్ చార్జ్ విద్యాశాఖ అధికారిని శ్రీమతి బి. హేమలత మండలంలోని ప్రాథమిక పాఠశాల (బాలురు), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరపల్లి పాఠశాలలో తనిఖీలు- పర్యవేక్షణ లు చేయడం జరిగింది. పాఠశాలలోని పరిసర ఆవాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పాఠశాల సిబ్బందికి మధ్యాహ్న భోజన ఏజెన్సీ కి సూచనలు చేశారు. త్రాగు నీటి ని, కిచెన్ షెడ్, రైస్ నిల్వలు, వంట సామాగ్రి ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం (మిడ్ డే మీల్స్) రుచి చూడడం జరిగింది. మధ్యాహ్న భోజనం "మెనూ" తూచ తప్పకుండా అమలు పరచాలని ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వీలైనంత త్వరగా ఏ.యన్.యం లకు, ఆశా కార్యకర్త లకు తెలపాలని కోరారు. తదనంతరం పాఠశాలలకు సంబంధించిన పలు రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు బి. సమ్మయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ పాల్గొన్నారు.





## దాతల సహాయంతో హనుమాన్ దేవాలయం అభివృద్ధికి శ్రీకారం

**( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 28 )**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గల శ్రీ హనుమాన్ దేవాలయం అభివృద్ధికి చైర్మన్ గూడూరి రఘుపతి రెడ్డి శ్రీకారం చుట్టారు. గ్రామంలో దాతల సహకారంతో దేవాలయం వెనకాల గల ఖాళీ స్థలంలో ఒక రూమ్ నిర్మాణానికి గురువారం రఘుపతి రెడ్డి తో పాటు గ్రామస్తులు భూమి పూజ చేసి ముగ్గును పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 1150 కిలోమీటర్ల శబరిమల పాదయాత్ర చేసిన శంకర్‌పల్లి అయ్యప్ప స్వాములకు సన్మానం

**శంకర్‌పల్లి మున్సిపల్ నవంబర్ 28 తెలుగు వెలుగు**

శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన సాయి భాస్కర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో 1150 కిలోమీటర్ల శబరిమల పాదయాత్ర పూర్తి చేశారు. శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని తిరిగి గురువారం పట్టణానికి స్వాములు వచ్చారు. ఈ సందర్భంగా స్వాములను మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, బిజెపి యువనేత కార్తీక్ రెడ్డిలు కలిసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. స్వాములు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాలు, 175 గ్రామాల మీదుగా, ప్రతి రోజు 30 నుండి 40 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, శబరిమల చేరుకొని, స్వామిని దర్శించుకుని, తిరిగి స్వగృహానికి చేరుకున్నామని ప్రశాంత్, సాయి కిరణ్ రెడ్డి, విక్రాంత్ సింగ్, ప్రేమ్ గౌడ్, యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు.





# జంట సర్కిళ్లలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

## అధికారులు అనుమతించిన బీఆర్ఎస్ నాయకుల అనుమతి కావాల్సిందే

**అక్రమంగా 5 నుండి 7 అంతస్తులు**

**నోటి కాడి ముద్దను లాగేస్తున్నారని**

**అధికారులు, బిల్డర్లు ఆవేదన**

**అందినకాడికి దండుకుంటున్న**

**అవినీతి తిమింగలాలు**

**అనుమతులు ఒకలా...**

**నిర్మాణాలు మరోలా**

**బీఆర్ఎస్ నాయకుల అనుమతి**

**ఉంటే చాలు అన్నీ ఉన్నట్టే**

**కూకట్ పల్లి, (తెలుగు వెలుగు ప్రతినిధి )**

ఎక్కడైనా భవన నిర్మాణం కోసం అధికారుల అనుమతి తీసుకుంటే సరిపోతుంది కానీ కూకట్ పల్లి, మూసాపేట్ జంట సర్కిల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకుల అనుమతి తప్పనిసరి. స్థానిక టిఆర్ఎస్ నాయకులు అనుమతి ఉంటే చాలు ఏలాంటి నియమ నిబంధనలు అవసరం లేదని బిల్డర్లు యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకుడిని ప్రసన్నం చేసుకుంటే చాలు నిర్మాణ విషయంలో ఎలాంటి నియమ నిబంధనలను పాటించకున్నా అధికారులు తమ జోలికి రాకుండా చూసుకుంటారనే వాదన ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. జంట సర్కిల్లో ఎలాంటి అక్రమ నిర్మాణం చేపట్టిన ఓ నాయకుడు పేరు చెబితే అధికారులు సైతం మరో మాట మాట్లాడకుండా వెళ్ళిపోతారని బిల్డర్లు బహిరంగంగానే మాట్లాడు కుంటున్నారు. ఓ నాయకుడు తమ నోటి కాడి కూడు లాగేస్తున్నదని అధికారులు ఆవేదన చెందిన సంఘటనలు కూడా చాలానే ఉన్నాయి. దీంతో ఆ నాయకుడిని బిల్డర్లు అడ్డంపెట్టుకొని యాద్దేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. తమ పార్టీ అధికారంలో లేకున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే అండతో టిఆర్ఎస్ నాయకులు తమ అక్రమ సంపాదన కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. అధికారంలో లేకున్నప్పటికీ నియోజకవర్గంలో తమ ఆదిపత్యాన్ని ప్రదర్శించడం పట్ల స్థానిక ప్రజలే అసహనం వ్యక్తం చేస్తున్నారు. కూకట్ పల్లి జంట సర్కిల్లో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. అక్రమ నిర్మాణదారులు అనుమతులు ఒకలా తీసుకుని నిర్మాణాలు మరోలా చేపడుతున్న అధికారులు ఆ పక్క కూడా చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అన్నింటికీ అందుబాటులో ఉండటంతో పాటు దిన దినాభివృద్ధి చెందుతున్న కూకట్ పల్లిలో నివసించడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపడంతో ఇక్కడ ఇళ్లకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో అక్రమ నిర్మాణదారులు అధికారులను లోపర్చుకుని, అనుమతులు లేకున్న 5 నుంచి 7 అంతస్తులు నిర్మిస్తున్నారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా అధికారుల దృష్టికి తీసుకువస్తే తమకు ఆ విషయం తెలియదని, విచారణ చేపిస్తామని తప్పించుకోవడం విమర్శలకు తావిస్తోంది. జంట సర్కిల్లో పూర్తిస్థాయిలో అధికారగణం ఉన్నప్పటికి కూకట్ పల్లి లో యదేచ్ఛగా 5 నుంచి 7 అంతస్తులు నిర్మిస్తున్న తమ దృష్టికి రాలేదని అధికారులు తప్పించుకోవడం హాస్యస్పదంగా ఉంది. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సామాన్యునిపై అన్ని చట్టాలు ప్రయోగించే అధికారులు బడా బాబుల అక్రమ నిర్మాణాలకు రాజమార్గం చూపిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కూకట్ పల్లి లోని అవినీతి అధికారుల పై, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న బిఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ



ఆదాయానికి గండిపడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక డిమాండ్ చేస్తున్నారు.

## పురపాలకనందు డెవలప్మెంట్ మీద వివిధ రకాల కార్యక్రమాలు తెలుసుకొనుటకు సందర్శించిన 11 మంది ట్రేనిఐపీస్, ఐఏఎస్, లు

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

ఇందుమూలంగా సదాశివపేట పట్టణ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరికీ తెలియజేయునది ఏమనగా ఎం సి హెచ్ ఆర్ డి హైదరాబాద్ లో ట్రేని కావస్తున్న ఐపీస్, ఐఏఎస్, లు 11మంది సదాశివపేట పురపాలకనందు డెవలప్మెంట్ మీద వివిధ రకాల కార్యక్రమాలు తెలుసుకొనుటకు పురపాల సంఘం కు రావడం జరిగింది వివిధ సెక్షన్ అధికారులతో సంభాషణలు జరిపిన తర్వాత ఊబ చెరువు పైన డెవలప్మెంట్ ఆక్టివిటీస్ పరిశీలించి అక్కడి నుండి హనుమాన్ నగర్ వికారాబాద్ రోడ్డు నందు మిషన్ భగీరథ ట్యాంక్ ను సందర్శించి సదాశివపేట పట్టణ మంచినీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందో తెలుసుకుని తదుపరి అక్కడి నుండి సిద్ధాపూర్ లో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ నీ సందర్శించి విధులలో ఉన్న డాక్టర్ల పనితీరుని ఎలా ఉంది అని అక్కడ ఉన్న పేషంట్లను తెలుసుకొని తగిన సూచనలు ఇవ్వడం జరిగింది అక్కడినుండి ఆర్ఎంహెచ్ఎస్ స్కూల్లో ఉపాధ్యాయులతో అక్కడ ఉన్న పిల్లలతో మాట్లాడింది చదువుల గురించి తెలుసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, వైస్ చైర్మన్ చింతా గోపాల్, కమిషనర్ ఉమా,భాస్కర్ టీ పి ఓ, ఉమేందర్ సింగ్ మేనేజర్,రాజేష్ కుమార్ ఏ ఇ,పాల్గొనడం జరిగింది ఇట్లు కమిషనర్ పురపాలక సంఘం సదాశివపేట





## మాలల సింహ గర్జన మహాసభ

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 28**

మాలల సింహ గర్జన మహాసభ డిసెంబర్ 01/12/2024 నాడు హైదరాబాద్ పేరేరా గ్రౌండ్ లో మాలల సింహ గర్జన ప్రోగ్రాం మన జాతీ ఐక్యత కోసం భవిష్యత్తు తరాల హక్కుల కోసం హైదరాబాదులోని నలుమూలల నారాయణఖేడ్ ప్రాంతం వాస్తవులు హైదరాబాదులో జీవన ఉపాధి కోసం వెళ్లి నా మాల సోదరులందరూ డిసెంబర్ ఒకటవ తారీఖు నాడు ఆదివారం రోజున ప్రతి ఒక్కరు మాలల సింహగర్జన సభకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా మాలల సింహ గర్జన సభకు తరలి రావలసిందిగా నా యొక్క విజ్ఞప్తి చేస్తున్నాను ఈ సభ మన ఆత్మ గౌరవ సభ తెలంగాణ రాష్ట్ర నలుమూల నుండి ప్రతి గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు మీరు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయగలరని మనవి నారాయణఖేడ్ నియోజకవర్గం మాల మహానాడు ఉపాధ్యక్షులు మీ ముత్యాల సాయిలు




## ఎంఐఎం జిల్లా ఇన్‌చార్జిను కలిసిన ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్ .

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 28**

ఎంఐఎం సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్, కార్వాన్ శాసనసభ్యులు కౌసర్ మొహియుద్దీన్‌ను నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ గురువారం మర్యాదపూర్వకంగా కలసి నారాయణఖేడ్ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు.నారాయణఖేడ్‌లో ఎంఐఎం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ,మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంఐఎం సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్, కర్వాన్ శాసనసభ్యులు కౌసర్ మొహియుద్దీన్ నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ నే సూచించారు .ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు చాంద్ పాషా, అబ్దుల్ జబ్బార్, షేక్ అంజేద్, సల్మాన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-ఎన్.శంకర్,మండల విద్యాధికారి, సదాశివపేట మండలం,**

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట పట్టణంలో గల రవీంద్ర మోడల్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలు, గవర్నమెంట్ న్యూ హై స్కూల్ మరియు న్యూప్రాథమిక పాఠశాల (కోహిర్ బేస్) పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు, రెండు ఉన్నత పాఠశాలలో గల 10వ తరగతి విద్యార్థులకు, వార్షిక పరీక్షలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు విషయాలవారీగా తగు చర్యలు తీసుకోవాలని తెలుపడం జరిగిందని, న్యూ ప్రాథమిక (కోహిర్ బేస్) పాఠశాల మరియు రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా ప్రాథమిక అంశాలు తరగతి వారిగా తెలుగు, ఇంగ్లీష్ చదివించి, వ్రాయించడం జరిగిందని మరియు గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించడం జరిగిందని, అదేవిధం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండే సమయంలో పాత్రలు మరియు వడ్డించేవారు శుభ్రతను పాటించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాఠశాల ఆవరణ ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్,రవీంద్రనాథ్, రాజు,సరిత,అక్బర్, సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.





# ఆదివాసులు అభివృద్ధి విద్యాతోనే సాధ్యం

## ఆసిఫాబాద్ డి ఎస్ పి కరుణాకర్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 28 ఆసిఫాబాద్**

జైనూర్ విద్యాతోనే ఆదివాసుల అభివృద్ధి సాధ్యమని ఆసిఫాబాద్ డి ఎస్ పి కరుణాకర్ అన్నారు. జైనూర్ మండలము మార్లవాయి గ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు ఆత్రం ప్రభాకర్ పాక్షిక అంధత్వముతో ఉండి,కూడా టి ఈ టి లో ఉతిర్నుడై డి ఎస్ సి కి సన్నద్ధం అవుతుందటముతో..చదవడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించి,ఆత్రం ప్రభాకర్ ల్లో ఉన్న పట్టుదలను గమనించి అతని ప్రేపరషన్ కు ఉపయోగపడే మాగ్నిఫైడ్ గ్లాస్ సెట్ ను హైమన్ డార్ఫ్ లైబ్రరీ స్టడీ సర్కిల్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి చూపు సరిగా లేకపోయినా పట్టుదలతో చదివి డి ఈ డి టి ఈ టి లో క్వాలిఫై కావడం అతి తక్కువ మార్కులతో ఉపాధ్యాయ నియామక కొలువు కోలిపోయిన క్రుంగి పోకుండా మనోధర్యంతో మళ్లీ తన ప్రిపరేషన్ ని మొదలుపెట్టి ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువు సాధించేవరకు.. అందరికీ స్ఫూర్తి దాయకంగా ముందుకు సాగుతున్న ఆత్రం ప్రభాకర్ కి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, తన ప్రేపరేషన్ కు కంటి చూపు సరిగా లేక ఇబ్బందిగా ఉందని అక్షరాలు పెద్దగా కనిపించేందుకు చదివేందుకు పెద్ద బూతద్దము కూడిన మాగ్నిఫైడ్ రీడింగ్ గ్లాస్ కావాలని ఎస్సై రామారావు కు తెలపడముతో తను తెప్పించగా ఈరోజు డార్ఫ్ లైబ్రరీ సర్కిల్ యందు అందజేశారు. అదేవిధముగా టి ఇ టి డి ఎస్ సి కి ప్రిపేర్ అయ్యో ఆదివాసీ యువతీ యువకులకు త్వరలో మెటీరియల్ అందచేస్తామని పేర్కొన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ కష్టపడుతున్న విధానాన్ని గమనించి నాకు సాయం అందించిన పోలీస్ శాఖ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమములో జైనూర్ సిఐ రమేష్, గ్రామ ఉపాధ్యాయుడుకనక వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి క్యాంటీన్ దగ్గర ఒక గుర్తు తెలియని వృద్ధ మహిళ మృతి!

**(సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ప్రభుత్వ ఆసుపత్రి క్యాంటీన్ దగ్గర ఒక గుర్తు తెలియని వృద్ధ మహిళ !! అందాజా 50 నుండి 60 సంవత్సరాలు, స్పృహ లేకుండా పడి ఉండడంతో, వార్డ్ బాయ్ శ్రవణ్ గౌడ్ అట్టి వృద్ధ మహిళను దవాఖాన లోపలికి తీసకువెళ్ళి డ్యూటీ డాక్టర్ కి చూపించగా, డాక్టర్ చూసి చనిపోయినట్లు నిర్ధారించడంతో అట్టి వృద్ధ మహిళ శవాన్ని మార్చురీలో ఉంచినారు.అట్టి వృద్ధ మహిళకు కుడికాలకు గాయమైనట్లు ఉన్నది. అట్టి మహిళ దవఖానకు ఏదో రోగం వలన వచ్చి ఇక్కడే దవఖాన చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో అడుక్కుతింటూ హాస్పిటల్ ఎదురుగా ఉన్న షట్టర్ల ముందు పడుకునేదని తెలిసింది.అట్టి మహిళ గురించి ఏదైనా సమాచారం తెలిసిన యెడల సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వవలసిందిగా సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్ రమేష్ గారు తెలిపినారు



## రిక్షా పుల్లర్స్ కాలనీలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**


శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని రిక్షా పుల్లర్స్ కాలనీలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రిక్షా పుల్లర్స్ కాలనీ లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి వర్ధంతి సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక తత్వవేత్త,ఉద్యమకారుడు ,సంఘసంస్కర్త, దిగువ కులాల సమాన హక్కుల కొరకు ,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం , మహిళా విద్య కోసం పోరాడిన వ్యక్తి అని,భారత దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన జ్యోతిరావు పూలే దంపతులు అని అన్నారు. నేటితరం జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య, మధు ,మల్లేష్, కృష్ణ, యశ్వంత్, జగదీష్ గౌడ్, ప్రవీణ్, విక్రమ్, కిరణ్, విద్యాసాగర్, రవీందర్రావు, బాబు, రవి, శ్రీనివాస్, బద్రి, లడ్డు, మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అగాపే ఆశ్రమంలో అన్నదానం.

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో ఉదయ్ నరసింహ పుట్టినరోజు శుభ సందర్భంగా అగాపే ఆశ్రమంలో వారికి భోజనాలు సిద్ధపరిచారు. బోయరెడ్డి పల్లె న్యూ పెన్నా సిమెంట్ లో పనిచేస్తున్న బి మురళి, భార్య మానస ,కుమారులు ఉదయ్ నరసింహ, ప్రశాంత్ నరసింహ,వీరి కుటుంబం తమ కుమారుని పుట్టినరోజు శుభ సందర్భంగా కుటుంబముతో కలిసి ఆశ్రమంలో ఉంటున్న వారందరికీ అన్నదానం చేశారు. వారితోపాటు పుష్పలత, కరుణాకర్ ,పర్వత రెడ్డి, వెంకటరంగయ్య , బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆ కుమారునికి శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.





## ఆర్థిక ఇబ్బందులతో చెరులో దూకి యువకుడు ఆత్మహత్య...

**వికారాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**



వికారాబాద్ జిల్లా, మొరం పేట మండలంలోని టేకులపల్లి అయ్యన్న పెద్ద చెరువులో దూకి యువకుని ఆత్మహత్య...మృతుని కుటుంబ సభ్యులు మరియు మోమిన్ పేట ఎస్సై అరవింద్ కుమార్ తెలిపిన వివరాలను బట్టి టేకులపల్లి గ్రామానికి చెందిన ఫుల్ మద్ది కృష్ణ (24) సం:లు కుటుంబ పోషణకు చేసిన అప్పుల గురించి కుటుంబ సభ్యులతో కలిసి 4 నెలలు క్రితం టేకులపల్లి గ్రామాన్ని విడిచి తల్లిదండ్రులతో భార్యతో శంకర్పల్లి మండలంలోని టంగుటూరు కు వెళ్లి ఒక ఫామ్ హౌస్ లో పనిచేస్తున్నారు. తేదీ 27.11.2024 నాడు ఉదయం 10:30 గంటలకు వేరే ఊరిలో పనికి వెళ్తున్నానని కుటుంబ సభ్యులతో కృష్ణ చెప్పి బైకు తీసుకొని బయలుదేరి వెళ్లి, కుటుంబ పోషణకు అప్పులకు మరియు ఆర్థిక సమస్యలు వలనతీవ్ర మనస్తాపానికి చెంది టేకులపల్లి గ్రామం చివరన ఉన్న అయ్యన్న పెద్ద చెరువు పై కట్ట మీద పక్కన బైకు ఉంచి జీవితంపై విరక్తి చెంది చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి ఈమధ్యనే పది నెలల క్రితం వివాహం అయినదని తెలిసింది. మృతుని యొక్క తండ్రి రఘు యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి మర్పల్లి ప్రభుత్వాసుపత్రిలో మృతుని శవానికి పంచనామ నిర్వహించి దర్యాప్తు కొనసాగించ మైనది అని మోమిన్ పేట ఎస్సై ఆర్వింద్ కుమార్ తెలిపారు

## ఘనంగా జ్యోతిబాపూలే 134 వర్ధంతి

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 28 )**

సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘణమైన నివాళులు అర్పించిన హుజురాబాద్ జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ అంబేద్కర్ వాదులు ఈ కార్యక్రమంలో పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, యస్సి కార్పోరేషన్ మాజీ చెర్మెన్ బండ శ్రీనివాస్,మున్సిపల్ ఛైర్పర్సన్ గందె రాధిక,మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్,పట్టణ సిఐ తిరుమల్ గౌడ్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఖాలీద్ హుస్సేన్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, సోల్లు బాబు,యేముల పుష్పలత, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్ రామ్ రాజేశ్వర్ బొంగు రవీందర్, ఎర్రబోజు నారాయణ, కొలిపాక సమ్మయ్య, బండారి సదానందం, తునికి రవి, యండి రియాజ్,మేకల మొగిలయ్య మొలుగు శ్రీధర్ ఇల్లెందుల సమ్మయ్య చందుపట్ల జనార్దన్ మోరె తిరుపతి వేణు ప్రతాప నాగరాజు సొల్లు సునిత ఎస్ కె జలీల్ తులసి లక్ష్మణమూర్తి గొస్కుల మధుకర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా జ్యోతి పూలే వర్ధంతి వేడుకలు :

### పూలే స్ఫూర్తితో బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలి:

### ఐ.ఎన్.టి.యూ.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి (కుత్బుల్లాపూర్):**

మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పూలే వర్ధంతి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లోని కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సాంఘిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే మనుధర్మం నాలుగు పాదాల మీద నడుస్తున్న సమయంలో మహిళలకు విద్యతోనే సాధికారిత ఉంటుందని,మహిళలకు ప్రప్రదంగా పాఠశాల ఏర్పాటు చేసి విద్యనందించిన మహనీయుడని కొనియాడారు. పూలే తన భార్యకు చదువు నేర్పి మహిళలకు ఉపాధ్యాయురాలుగా అవకాశం కల్పించారన్నారు. కుల,మతాలకు వ్యతిరేకంగా మను ధర్మానికి వ్యతిరేకంగా పోరాడరన్నారు. బీసీలందరూ ఐక్యంగా ఉండి మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వ్యాఖ్యానించారు. బీసీలకు సమన్యాయం జరగాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ కుల గణన జరుపుతుందని స్థానిక సంస్థల్లో బీసీల వాటా కోసం పోరాడాలని,చట్టసభలలో జనాభా ప్రాతిపదిక మీద వాటా కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వరమ్మ,బీసీ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ మహేష్,దళిత నాయకులు యాదగిరి,నాయకులు బాబు,శేఖర్,దరిపెల్లి యాదగిరి, మహిళా నాయకురాళ్లు కళావతి,లక్ష్మి,సులోచన తదితరులు పాల్గొన్నారు..



## పట్టుబడిన గంజాయిని దహనం చేసిన పోలీస్ అధికారులు

**(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 28)**

తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో పోలీసులు నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న సుమారు ఒక కోటి ముప్పై మూడు లక్షల రూపాయల విలువైన ఐదు వందల ముప్పై ఐదు కిలోల గంజాయిని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీ రవి పర్యవేక్షణలో హనుమకొండ జిల్లా, కాజీపేట మండలం అమ్మవారిపేట శివారు ప్రాంతంలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్ పరిశ్రమలోని బాయిలర్ లో పట్టుబడిన గంజాయిని దహనం చేశారు. ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట ఎస్. ఐ రాజు తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## కెసిఆర్ దీక్ష దివస్ కు భారీగా తరలుదాం.....

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్..

**మెదక్ జిల్లా తెలుగు వెలుగుశివ్వంపేట ప్రతినిధి**




కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి కెసిఆర్ దీక్ష చేపట్టిన నవంబర్ 29ని ప్రతి ఏడాది దీక్ష దివస్ గా జరుకోవడం జరుగుతుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నేడు శుక్రవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో జరుగనున్న దీక్ష దివస్ కార్యక్రమానికి శివ్వంపేట మండలం నుండి గులాబీ దళం నాయకులు అధిక సంఖ్యలో తరలివెల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ దీక్ష దివస్ కార్యక్రమానికి తరలివెళ్ళడానికి మండలంలోని చిన్నగొట్టిముక్కుల చౌరస్తా నుండి తరలివెల్లడం జరుగుతుందని, మండలంలోని గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ గారి ఆధ్వర్యంలో జరిగిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని.





## ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నేత ఆరికెపూడి గాంధీ...

### జనంపల్లి పురేందర్ రెడ్డి...

తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నేత శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అని రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి పేర్కొన్నారు. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పి ఏ సి చైర్మన్ అరికెపూడి గాంధీ గురువారం తన కార్యాలయంలో షాదీ ముబారక్ ,కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకెప్పుడు గాంధీ మాట్లాడుతూ గత రెండు రోజుల్లో సుమారు 160 మందికి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది అన్నారు. కల్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ వివిధ కాలనీలలో సిసి రోడ్లు బిటి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ శేర్లింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్న నాయకుడనే కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి, ఎండి ఇబ్రహీం, కాశీనాథ్ యాదవ్, శాస్త్రి, కుమారు తదితరులు పాల్గొన్నారు.



## కూకట్పల్లిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన బండి రమేష్...

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి నియోజక వర్గం లోని వివిధ డివిజన్ లకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 1లక్ష 52,500 వేల విలువైనా చెక్కులను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలనగర్ కార్యాలయంలో గురువారం రోజున నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, ప్రకాష్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, అస్లాం, పిలై అరుణ్, బాలరాజు, కృష్ణ, అరుణ్, పర్వేజ్ , నరేందర్, శివ, రావుస్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




## కూకట్పల్లిలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న

### ఎమ్మెల్సీ మండలి చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి...

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లిలోని నరేన్ గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బీరం ఇంద్రారెడ్డి కుమార్తె వివాహానికి ఎమ్మెల్సీ మండలి చీఫ్ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సంజీవరావు, మేకల మైకెల్, లక్ష్మీనారాయణ, రాజా ముదిరాజ్,కొమ్ము బాబురావు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## వడ్డేపల్లి ఎన్క్లేవ్ వద్ద జరుగుతున్న రోడ్డు పనులను రాత్రివేళ ఆకస్మికంగా తనిఖీ చేసిన

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...

తెలుగు వెలుగు ప్రతినిధి

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో గల వడ్డేపల్లి ఇంట్లో వద్ద జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను బుధవారం రాత్రి పీఏసీ చైర్మన్ శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిరంతరం ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఈ రోడ్డును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను అరికెపూడి గాంధీ ఆదేశించారు. అలాగే నాణ్యత ప్రమాణాలను విధిగా పాటిస్తూ చక్కటి రోడ్డును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి ఎంక్లేవ్ సంక్షేమ సంఘం ప్రతినిధులు పిఎస్ఆర్కే భగవాన్ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## కూకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో నేడు జరిగే దీక్ష దివస్ ను విజయవంతం చేయండి...

### బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా...

తెలుగు వెలుగు ప్రతినిధి



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన దీక్షను పురస్కరించుకొని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో చేపట్టనున్న దీక్ష దివస్ కార్యక్రమాన్ని కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న దీక్ష దివస్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ , మల్కాజ్ గిరి పార్టీ కార్యాలయం ( దుండిగల్ పోలీస్ స్టేషన్ దగ్గర ) ఆవరణలో దీక్ష - దివస్ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం యం. ఎల్. ఎ మాధవరం కృష్ణా రావు నాయకత్వములో నియోజకవర్గం లోని అన్ని డివిజన్ ల ను%శీ%డి కార్పొరేటర్లు, పార్టీ నాయకులు,మహిళలు నాయకులు, కార్యకర్తలు అందరు భారీగా తరలి వచ్చి దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతము చేయాలనీ సతీష్ అరోరా పిలుపునిచ్చారు

## అయ్యప్ప స్వాములను ఘనంగా సత్కరించిన

### సాయి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శివరాజ్ గౌడ్...

తెలుగు వెలుగు ప్రతినిధి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ కాలనీ కి చెందిన శివరాజ్ గౌడ్ నివాసంలో అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 41 రోజులు కట్టిన దీక్ష చేస్తున్న అయ్యప్ప స్వాములను శివరాజ్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ప్రదీప్ రెడ్డి, రామరాజు, దయాసాగర్, పరమేష్, గోపాల్ రావు, నవీన్ రావు, ఎం రాములు సాగర్, ఆస్కానీ కొండయ్య సాగర్, నరేష్ రెడ్డి, కేబుల్ జగన్, భారత్ గౌడ్, రవి, పృధ్వి, శివ తదితరులు పాల్గొన్నారు.



## కెపిహెచ్బి కాలనీలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు...

### పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

### జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

తెలుగు వెలుగు ప్రతినిధి

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు కేపిహెచ్బి కాలనీలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భముగా జనసేన పార్టీ 5 వ ఫేస్ ఆఫీసు లో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారులు తత్వవేత్త సంఘ సేవకులు మహిళల విద్య కోసం, అణగారిన వర్గాల వారి హక్కులకోసం, వారి సాధికారత కోసం, అంటరానితనాన్ని రూపుమాపటం కోసం తన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేశారని, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే గారని, భారత దేశంలో మహిళల విద్య కోసం మొట్టమొదటి పాఠశాలను నెలకొల్పి మహిళలను విద్యావంతులుగా తయారుచేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, అటుమూరు మోహన్, పోలే బోయిన శ్రీనివాస్, శంకర్రావు ,గంటా నవీన్, గోపి,పులగం సుబ్బు, వీర మహిళలు గాలి అనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## నారా రామ్మూర్తి నాయుడు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న

### కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

తెలుగు వెలుగు ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్లోని చిత్తూరు జిల్లా నారావారి పల్లెలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు స్వర్గీయ నారా రామమూర్తి నాయుడు దశదినకర్మ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు గురువారం హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుని, మంత్రి నారా లోకేష్ ని కలిసి పరామర్శించారు.



## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు దుండిగల్ లో జరిగే దీక్ష దివస్ ను విజయవంతం చేయండి...

### బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్

తెలుగు వెలుగు ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న దీక్ష దివస్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దుందిగల్ లో శుక్రవారం జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశానుసారం బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఉదయం 09:00 గంటలకు తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ చేపట్టిన దీక్ష రోజు గుర్తుచేసుకుంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న దీక్ష దివస్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దుందిగల్ లో (పోలీసుస్టేషన్ ఎదురుగా) జరిగే సమావేశంలో బాలాజినగర్ డివిజన్ కు సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు అందరు తప్పకుండ పాల్గొని జయప్రదం చేయాలని సిహెచ్ ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత:

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లిలోని మాజీ ఎంపిటిసి,మాజీ సర్పంచ్ తలారి యాదగిరి ముదిరాజ్ కుమారుడు తలారి మధుసూదన్ నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ,బాలాజీ నాయక్,మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి,కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ,మహేందర్ యాదవ్,సాయి యాదవ్,శంకర్ నాయక్,27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్ నాయక్,మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్,నాయకులు సుధాకర్ రెడ్డి,విష్ణు యాదవ్,మహేందర్,అనీల్ కుమార్,శ్రీధర్ ముదిరాజ్,గణేష్ ముదిరాజ్,రాజు ముదిరాజ్,సంగోళ్ల రమేష్,మల్లేష్,స్థానిక నాయకులు,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు..



## ఇరుముడితో శబరికి పయనమైన కూకట్పల్లి పాత్రికేయ అయ్యప్ప స్వాములు...

తెలుగు వెలుగు ప్రతినిధి

నలభై ఒక్క రోజుల పాటు కఠిన నియమాలతో అయ్యప్ప దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు మణికంఠుని దర్శనం కోసం శబరి యాత్రకు బయలుదేరారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అయ్యప్ప స్వామి ఆలయంలో శబరిమల యాత్రకు బయలుదేరే అయ్యప్ప స్వాములు ముందుగా అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు యోగేశ్వర శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారణ దీక్ష స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఇరుముడి కట్టుకున్న మలాదారణ దీక్ష స్వాములు పాత్రికేయులు శ్రీనివాసరెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో సన్నిధానం స్వాములు శ్రీధర్ గురుస్వామి, శ్రీకాంత్ గద స్వామి, కన్నె స్వాములు మల్లేష్ స్వామి, అనిల్ కుమార్ స్వామి లు అయ్యప్ప శబరి యాత్రకు బయలుదేరారు. అనంతరం ఇరుముడిని తలపై పెట్టి యాత్రను ప్రారంభించారు. ఇరుముడిని తలపై పెట్టుకున్న స్వాములు స్వామి శరణాలు చేస్తూ ముందుకుసాగారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఇరుముడి కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం వీరికి భక్తులు, మహిళలు, బంధువులు మంగళహారతులతో ఘనంగా సాగనంపారు.



# ధనిక దేశాల దురాశ ...మొక్కుబడిగా 'కాప్' సదస్సులు

తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రపంచ వాతావరణ సదస్సు కాప్-29 అజర్ బైజాన్‌లోని బాకులో జరిగింది. నవంబర్ 11-22 మధ్య జరగాల్సిన ఈ సదస్సును అంతర్గత విభేదాలు, వాగ్వివాదాల వల్ల రెండు రోజులు పొడిగించారు. అయినా వాతావరణ మార్పులను సమష్టిగా ఎదుర్కోవాలన్న లక్ష్యం నీరుగారిపోయిందని వర్ధమాన దేశాలు నిరసిస్తున్నాయి. గ్లోబల్ వార్మింగ్ అనేది, ఇంకేమాత్రమూ శీతల దేశాల శాస్త్రీయ చర్చలకో, ఎవరో కొందరు ÷-లక్లైమెట్ శాస్త్రవేత్తల హెచ్చరికలకో పరిమితమైనది కాదు. ఆ ఫలితాలను ఇప్పుడు స్వయానా అనుభవిస్తున్నాం. ఉత్తర భారతం లోనే కాదు, యూరోప్‌లో కూడా ఉష్ణోగ్రతల రికార్డులు బద్దలవుతున్నాయి. భూ ష్ణోగ్రతలను 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ తగ్గించాలనే ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. సగటు ఉష్ణోగ్రతలను, 20 ఏళ్లకు లెక్కించి చెప్పాలనే సాంకేతిక కారణం పక్కన పెడితే, ఇప్పటికే 1.5 డిగ్రీల మార్కును దాటేశాము. వాతావరణ మార్పుల తీవ్రత వల్ల చాలా ప్రాంతాలు నివాసయోగం కాకుండా పోతున్నాయి. వాతావరణ విపరీతాల వల్ల దిగువ ప్రాంతాలే కాక, అన్ని ప్రాంతాలకూ తీవ్రమైన నష్టం జరుగుతోంది. చరిత్రలో ఒక లక్షా 25 వేల సంవత్సరాలకు ముందు మనుషులు ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఆఫ్రికాను వదిలి యురేషియాకు పోతున్న సందర్భం అది. ఇప్పుడు మళ్లీ ఈ వాతావరణ అస్థిరతలు ఎక్కడికి దారితీస్తాయో, అర్థం కాని పరిస్థితి ఉంది. ధనిక దేశాలు బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలను దీర్ఘకాలంగా వాడుతున్నాయి. ఇది భూగోళం వేడెక్కడానికి కారణమవుతోంది. దీనివల్ల సముద్రాలు పొంగి ద్వీపదేశాలు ముంపునకు గురవుతున్నాయి. అవి క్రమంగా అదృశ్యమయ్యే ప్రమాదముంది. వాతావరణ మార్పులు తెచ్చిపెడుతున్న వరదలు, తుపానులు, అనావృష్టి వంటివి పేద దేశాలను ఎక్కువగా నష్టపరుస్తున్నాయి. ఈ నష్టాలకు పరిహార నిధిని ఏర్పాటు చేస్తారనీ, దాని పరిమాణాన్ని కాప్-29లో నిర్ణయిస్తారని ఆశించారు.

భూతాపానికి దారితీస్తున్న కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు కొత్త మార్గాలను గుర్తిస్తారనీ భావించారు. భూఉష్ణోగ్రత పెరుగుదల 2030కల్లా 1.5డిగ్రీల సెల్సియస్ ను చేరుకుని, ఆపైన మించిపోవచ్చని ఐరాస అనుబంధ సంస్థ యూఎన్ఈపీ తాజా నివేదిక హెచ్చరించింది, దీన్ని నివారించడానికి కాప్-29 దిశానిర్దేశర చేస్తుందని అందరూ విశ్వసించారు. వాతావరణ మార్పుల నిరోధానికి గతంలో క్యోటో, పారిస్, గ్లాస్గో, దుబాయ్ సదస్సుల్లో తీసుకున్న నిర్ణయాల అమలుకు కాప్-29 గట్టి చర్యలు తీసుకొంటుందనీ భావించారు. భూతాపానికి బాధ్యులైన సంపన్న దేశాలు మరింత ఎక్కువ బాధ్యత తీసుకుని శిలాజ ఇంధన వినియోగాన్ని తగ్గించాలనే డిమాండ్ ఉంది. వాతావరణ మార్పుల వల్ల నష్టపోతున్న తమకు భారీగా ఆర్థిక సాయం చేయాలనీ పేద దేశాలు కోరుతున్నాయి. ఇందుకోసం కాప్-29 సదస్సులో ఎక్కువ నిధులిస్తూ నూతన సమష్టి పరిమాణాత్మక లక్ష్యాల నిర్దేశర జరుగుతుందని ఆశించారు. తీరా కేటాయింపులను చూసి వర్ధమాన దేశాలు పెదవి విరిచాయి. తీవ్ర నిరసననూ తెలిపాయి. సంపన్న దేశాలు తమ కష్టనష్టాలను పట్టించుకోకుండా తోచినంత విదిలిస్తున్నాయని అవి మండిపడుతున్నాయి. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ఏటా 1.3లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక సాయం అవసరమని పేద దేశాలు స్పష్టంచేస్తున్నాయి. కానీ, కాప్-29లో ధనిక దేశాలు 30 వేల కోట్ల డాలర్లతో సరిపెట్టాయి. అది కూడా 2035 నుంచి అందిస్తామని మెలిక పెట్టాయి. ఇది అరకొర మొత్తమేనని భారత్ సైతం గట్టిగా నిరసించింది. నైజీరియా, క్యూబా, బొలీవియా, చిన్న ద్వీప రాజ్యాల సంఘం, ఆఫ్రికా గ్రూపు, అల్పాదాయ దేశాల సంఘం కూడా నిరసన గళం విప్పాయి. సంపన్న రాజ్యమైన కెనడా కూడా పేద దేశాలతో గొంతు కలపడం విశేషం. వాతావరణ ÷నాన్స్ సమస్య ఇకముందూ రగులుతూనే ఉండే అవకాశం కనిపిస్తోంది. సంపన్న దేశాలు 2020 నుంచి వాతావరణ ÷నాన్స్ కింద ఏటా




10 వేల కోట్ల డాలర్లు ఇస్తామని వాగ్దానం చేశాయి. 2022లో సదరు లక్ష్యాన్ని అందుకున్న ఆ దేశాలు 2025 వరకు దీన్ని కొనసాగిస్తామన్నాయి. ఇప్పుడు తమ సాయాన్ని 30వేల కోట్ల డాలర్లకు పెంచుతున్నామనీ, అదీ ఉదారంగా ఇస్తున్నదేనని వాదిస్తున్నాయి. వాస్తవానికి 2030కల్లా 50వేల కోట్ల డాలర్ల సాయం అందిస్తామని అవి మొదట్లో ప్రతిపాదించాయి. అది చివరికి 30వేల కోట్ల డాలర్లకు తగ్గింది. వచ్చే ఏడాది బ్రెజిల్‌లో జరిగే కాప్-30 సభలో వార్షిక వాతావరణ ÷నాన్స్‌ను 1.3లక్షల కోట్ల డాలర్లకు పెంచే విషయం పరిశీలిస్తామన్న మాటతో సరిపెట్టేశారు. వాతావరణ వైపరీత్యాలతో 2049 నాటికి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఏటా 19 నుంచి 59 లక్షల కోట్ల డాలర్ల మేర నష్టం వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబరు-అక్టోబరు మాసాల్లో కేవలం రెండు తుపాన్లతో అమెరికాకు 10వేల కోట్ల డాలర్ల నష్టం సంభవించింది. 2023లో చైనా ప్రకృతి ఉత్పాతాలతో 4200 కోట్ల డాలర్ల ఆర్థిక నష్టాన్ని చవిచూసింది. పేద దేశాల సంగతి చెప్పనవసరమే లేదు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో పేద దేశాలకు ఆర్థిక సాయం కోసం 72 కోట్ల డాలర్లతో నష్టనివారణ నిధిని ఏర్పాటు చేయాలని కాప్-29 నిశ్చయించింది. ఇది ఏ మూలకూ సరిపోదు. అమెరికా 1.75 కోట్ల డాలర్లను నిధికి అందిస్తానని వాగ్దానం చేసింది. అయితే, వాతావరణ మార్పులు బూటకమని వాదించే ట్రంప్ ప్రభుత్వం రానుంది. దీంతో ఆ కొద్ది సాయమైనా అందేది అనుమానమే. ప్రపంచంలో పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తి సామర్థ్యాన్ని 2030కల్లా మూడు రెట్లు పెంచాలనేది కాప్-29 లక్ష్యం. కానీ, శిలాజ ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి ప్రత్యేక తీర్మానం చేయకపోవడం గమనార్హం. దీనివల్ల సంపన్న దేశాలు బొగ్గు, చమురును యథేచ్ఛగా వినియోగిస్తాయనే ఆందోళన వ్యక్తమైంది. వాతావరణ మార్పుల నిరోధానికి సంపన్న, వర్ధమాన దేశాలు ఒక్కతాటిపై నడవడం తప్పనిసరి. ఈ విషయంలో ఏకాభిప్రాయం లోపించడం కాప్-29లో స్పష్టంగా కనిపించింది. ఇక, ఇప్పుడు భూగోళం ఒక ప్రమాదపు అంచున ఉంది. ఇక వెనక్కు తీసుకోలేనంతగా వాతావరణ మార్పులు జరుగు తున్నాయి. ఇది ఇక ఒక్క ధనిక దేశాల సమస్య మాత్రమే కాదు. అయితే వారి దృష్టి అంతా ఇప్పుడు ఉక్రెయిన్‌లో రష్యాను ఏ విధంగా సైనికంగా ఓడించాలి, చైనాను ఆర్థికంగా ఎట్లా చుట్టుముట్టాలి అనేదే. పాలస్తీనాలో మానవ హననం జరిగినా సరే. చమురు సమృద్ధిగా వున్న పశ్చిమాసియాను లొంగదీసుకోవడానికి ఇజ్రాయిల్‌ను ప్రయోగించడం, మిగిలిన ప్రపంచంపై ఆధిపత్యం చలాయించడం ఎలా? అన్నదే వారి ఆసక్తి.ఇదే వారి సూత్ర బద్ధత (రూల్ బేస్డ్ ఆర్డర్). జి7 దేశాలు, ప్రకృతి నియమాలకే కాదు. ఇతర దేశాలకు కూడా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయి. తమ పెత్తనాన్ని నిలుపు కోవడానికి గుప్పెడన్ని ధనిక దేశాలు అందరి భవిష్యత్తును ఫణంగా పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక మెరుగైన ప్రపంచాన్ని ఏ విధంగా నిర్మించుకోవాలనేది పెద్ద సవాలు.

...

# ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

**తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి**

**పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, నవంబర్ 28

తెలుగు వెలుగు

విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళు ,, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు



డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..

# సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం

**బయటకు పరుగులు తీసిన కార్మికులు**

సంగారెడ్డి, నవంబర్ 28

తెలుగు వెలుగు

సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జిల్లాలోని జిన్నారం మండలం కాజీపల్లి పారిశ్రామికవాడలోని అరోరా లైఫ్‌సైన్స్ పరిశ్రమలో గురువారం ఉదయం మంటలు చెలరేగాయి. ఎంబీ-2 బ్లాక్‌లోని రియాక్టర్లలో సాల్వెంట్ మిక్సింగ్ జరుగుతుండగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో కార్మికులు భయంతో బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అందుపులోకి తీసుకొచ్చారు. రియాక్టర్ పేలుడుతో ఇండస్ట్రియల్ పార్కు ఒక్కసారిగా ఉలిక్కిపడింది. హైదరాబాద్ జీడిమెట్ల ఎస్ఎస్‌వీ ఫ్యాబ్ ఇండస్ట్రీస్ పాలిథిన్ సంచుల తయారీ కంపెనీలో మంగళవారం భారీ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. పరిశ్రమలో చెలరేగిన మంటలను అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి అర్ధరాత్రి వరకు అదుపులోకి తీసుకువచ్చారు. కంపెనీలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. భవనంలోని మూడో అంతస్తులో మంటలు చేరగా.. క్రమంగా ఒకటో అంతస్తు వరకు మంటలు అంటుకున్నాయి. ఆ తర్వాత భవనం మొత్తం మంటలు చెలరేగాయి. మంటల సమయంలో ఫ్యాక్టరీలోని కెమికల్ డ్రమ్ములు పెద్ద ఎత్తున నిల్వ ఉన్నట్లు సమాచారం. ఈ సమయంలో ఆ డమ్ములన్నీ పేలడంతో మంటలు మరింత చెలరేగాయి. ఫలితంగా మంటలను ఆర్పివేయడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. భారీగా చెలరేగిన మంటలతో ఆ ప్రాంతమంతా భారీగా పొగ కమ్మేసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలానికి నగరంలోని పలుచోట్ల నుంచి ఏడు ఫైరింజన్లను



తరలించారు. అలాగే, వాటర్ బోర్డుతో పాటు ప్రైవేటు ట్యాంకర్లతో నీటిని తరలించారు. ఒక దశలో మంటలు వంద మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడ్డాయి. దాంతో పాటు 200 మీటర్ల వరకు వేడిసెగలు వచ్చాయి. రసాయన డ్రమ్ముల పేలుడుతో మంటలు భారీగా ఎగిసిపడగా.. మంటలను అదుపులోకి తేవడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. మంటల ధాటికి భవనం గోడలు బీటలు వారి కూలిపోయింది. ప్రమాదంలో దాదాపు రూ.100కోట్లకుపైగా నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. ప్రమాదం జరిగిన సమయంలో కంపెనీలు వంద మందికిపైగా కార్మికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం నేపథ్యంలో కార్మికులంతా బయటకు వెళ్లిపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది.

# ఇథనాల్ కంపెనీకి నా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు :

## మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్, నవంబర్ 28 తెలుగు వెలుగు:

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ కంపెనీకి, తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తమకు వాటాలున్నాయని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు వాటాలున్నాయని నిరూపిస్తే వాళ్లకే రాసిస్తానని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని, దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉన్నారని, 2016లోనే దానికి రాజీనామా చేశాడన్నారు. అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. దానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమన్నారు. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసిందన్నారు. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో వున్నారని చెప్పారు. శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని తలసాని చెప్పారు. రేపు ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం కేన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడించారు. వేల మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.



# విద్యార్థులకు నాణ్యత లేని భోజనం..

**గురుకుల సిబ్బందికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చివాట్లు**

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు**

హైదరాబాద్,నవంబర్ 28 తెలుగు వెలుగు

రాష్ట్రంలోని గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గురుకులాన్ని గురువారం మధ్యాహ్నం సందర్శించారు. ప్రభుత్వం నుంచి బిల్లులు తీసుకుంటున్నప్పుడు.. విద్యార్థులకు సరిపడా భోజనం ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఆ గురుకులంలో ఉండే విద్యార్థులకు రెండు గిన్నెల నిండా అన్నం వండితే సరిపోతుంది.. కానీ ఒకే గిన్నెలో అన్నం మాత్రమే ఎందుకు వండుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నం ఉడకలేదని, నీళ్ల పప్పు, నీళ్ల చారు ఎందుకు వడ్డిస్తున్నారని ప్రశ్నించారు. మెనూ ప్రకారం వారంలో రెండు రోజులు విద్యార్థులకు నాన్ వెజ్ పెట్టాల్సి ఉండగా, నెలలో ఒకే రోజు నాన్ వెజ్ పెడుతున్నారని తెలిసి గురుకుల సిబ్బందిపై జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులంలోని విద్యార్థుల కోసం 30 లీటర్ల పెరుగు వాడాల్సి ఉండగా, కేవలం ఆరు లీటర్ల పెరుగుతో సరిపెట్టడంపైనా సిబ్బందిని నిలదీశారు. వారానికి ఐదు కోడి గుడ్లు ఇవ్వడం లేదని విద్యార్థులు చెప్పడంతో.. దానిపైనా గురుకుల సిబ్బందిని జీవన్ రెడ్డి నిలదీశారు. తన పరిశీలనలో వెల్లడైన సమస్యలను కలెక్టర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని ఆయన స్పష్టం చేశారు.



# ఈనెల 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట'

**డిసెంబర్ 07 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణ**

హైదరాబాద్,నవంబర్ 28 తెలుగు వెలుగు

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమానికి సిద్ధమైంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం పట్టనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివరాలను వెల్లడించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 07 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను పరిశీలించనున్నారు. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నేతలు ఇందులో పాల్గొంటారని కేటీఆర్ చెప్పారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణించారని%ో%. ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని తెలిపారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పొట్టన బెట్టుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని%ో% ముఖ్యమంత్రికి ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని కామెంట్స్ చేశారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కమిటీ నివేదికను పార్టీకి సమర్పిస్తుందని వివరించారు. ఈ నివేదికలోని అంశాలను శాసనసభ వేదికగా లేవనెత్తనున్నట్లు ప్రకటించారు.

# ఉభయ సభలు నేటికి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబర్ 28 తెలుగు వెలుగు**

పార్లమెంట్ ఉభయసభల్లో వరుసగా మూడో రోజు కూడా రభస కొనసాగింది. అమెరికాలో అదానీ సంస్థపై కేసుకు సంబంధించి చర్చ చేపట్టాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. దాంతో ముందుగా ఉభయసభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలు పునఃప్రారంభమైన తర్వాత కూడా ఉభయసభల్లో సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో సభలు రెండు రేపటికి వాయిదాపడ్డాయి.గురువారం ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారాలు చేశారు. వాయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకాగాంధీ వాద్రా, నాందేడ్ ఎంపీగా రవీంద్ర వసంత్‌రావు చవాన్ ప్రమాణం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆ తర్వాత ప్రతిపక్షాలు అదానీ అంశంపై చర్చకు పట్టుబట్టడంతో రేపటికి వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా అదే పరిస్థితి నెలకొనడంతో రేపటికి వాయిదా పడింది.



# రాంగోపాల్ వర్మ క్వాష్ పిటిషన్ వాయిదా

**అమరావతి, నవంబర్ 28 తెలుగు వెలుగు:**



ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ వచ్చే సోమవారానికి వాయిదా పడింది. ఏజీ వచ్చి వాదనలు వినిపిస్తారని, అందుకు సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరిన మీదట న్యాయమూర్తి విచారణను వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆర్జీవీ తరఫు న్యాయవాదుల వాదనలు వినిపిస్తూ ఒకే అంశంపై పలుచోట్ల కేసులు పెడుతున్నారంటూ ఆరోపించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌పై ఫొటోలు మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టినందుకుగాను రాంగోపాల్ వర్మపై ఒంగోలు, విశాఖ, గుంటూరు జిల్లాల్లో కేసులు నమోదయ్యాయి. ఈ కేసులపై పోలీసులు రెండు సార్లు నోటీసులు అందించినా వర్మ విచారణకు హాజరు కాకపోవడంతో పోలీసులు హైదరాబాద్, తమిళనాడులో గాలింపులు ప్రారంభించారు. ఇప్పటికే నాలుగురోజులు కావస్తున్న ఆర్జీవీ జాడను పోలీసులు కనుగొనలేక పోతున్నారు. ఈ క్రమంలో హైకోర్టులో ఆర్జీవీ ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషన్ వేయగా గత మంగళవారం కోర్టు విచారణ జరిపి వేసింది.

# దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు

**న్యూఢిల్లీ, నవంబర్ 28 తెలుగు వెలుగు:**

దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ప్రశాంత్ విహార్ ప్రాంతంలోని పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో గల ఓ స్వీట్ షాప్‌లో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గురువారం ఉదయం 11:48 గంటల సమయంలో స్వీట్ షాప్ వద్ద పేలుడు సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందింది. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ఈ మేరకు ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ప్రమాద స్థలిలో తెల్లటి పొడి లాంటి పదార్థం దొరికినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.




# అదుపుతప్పిన బస్సు బోల్తా

## 60 మంది విద్యార్థులకు గాయాలు

**బెంగళూరు, నవంబర్ 28 తెలుగు వెలుగు**

విహార యాత్రకు వెళ్లిన స్కూల్ బస్సు అదుపు తప్పి బోల్తా కొట్టడంతో 60 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన బస్సు నిదానంగా ఒకవైపు ఒరిగిపోవడంతో విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారని, లేదంటే మరింత ఘోరం జరిగేదని బాధిత విద్యార్థులు చెబుతున్నారు. కర్ణాటకలోని ఓ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులను ఉపాధ్యాయులు గురువారం ఉదయం హంపి, విజయపురలకు విహారయాత్రకు తీసుకెళ్లారు. బస్సు కొప్పాల్‌లోని గంగావతి సమీపానికి చేరుకోగానే బోల్తా పడింది. ప్రమాదంలో బస్సులో ఉన్న విద్యార్థులతోపాటు ఏడుగురు ఉపాధ్యాయులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ఉప్పెనై కదులుదాం.. దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

**(కుత్బుల్లాపూర్):**



సమైక్య రాష్ట్ర సంకెళ్ళను తెంచి,తల్లి తెలంగాణ విముక్తి కోసం బిఆర్ఎస్ అధినేత,ఉద్యమ నేత కెసిఆర్ 2009 నవంబర్ 29న చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను స్మరించుకుంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సూచనల మేరకు రేపు గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించబోయే దీక్షా దివాస్ కార్యక్రమం విజయవంతం చేయుటకై కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జిహెచ్ఎంసిలోని డివిజన్లు,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి సాధ్యమని భావించిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ "తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో" అనే ఉద్యమ పంథాలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు అని అన్నారు.ఈ సన్నాహక సమావేశాల్లో భాగంగా..

**125 – గాజులరామారం డివిజన్...**

దీక్ష దివాస్ కార్యక్రమం విజయవంతం పై గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు,అడ్వకేట్ కమలాకర్,ప్యాక్స్ డైరెక్టర్ పరిశ శ్రీనివాస్ యాదవ్,ఇబ్రహీం ఖాన్, అజయ్ గుప్తా,నవాబ్,తారా సింగ్,తిరుపతి యాదవ్, సుజాత,దూలప్ప,చందు ముదిరాజ్,చందు గౌడ్,సురేష్,చిన్న బాబి,శివ భాస్కర్,మూసాఖాన్, సుధాకర్,ఉపేందర్ రెడ్డి,చెట్ల వెంకటేష్,నారాయణ, హనుమంతు నాయక్,ఆసిఫ్,గౌస్,సుధాకర్ పాల్గొన్నారు..

**130 – సుభాష్ నగర్ డివిజన్....**

దీక్షా దివాస్ కార్యక్రమ సన్నాహక సమావేశంలో భాగంగా సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అధ్యక్షతన వారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్,పలు కాలనీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**131 – కుత్బుల్లాపూర్ డివిజన్...**

దీక్షా దివాస్ కార్యక్రమ సన్నాహక సమావేశంలో భాగంగా మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి,సీనియర్ నాయకులు కిషోర్ చారి,మహేష్,నజీర్,మధుకర్ రెడ్డి,వెంకటేష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**132 – జీడిమెట్ల డివిజన్...**

దీక్షా దివాస్ సన్నాహక సమావేశంలో భాగంగా 132 – జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సన్నాహక సమావేశంలో సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు,సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్,ఎల్లా గౌడ్,నరేందర్ రెడ్డి,సంపత్ గౌడ్,తోకల నగేష్ రెడ్డి,యేసు,ఆటో బలరాం,నదీమ్ రాయ్,అనిల్,బాల మల్లేష్, జిల్లా నాయకురాలు అరుణ,కల్పన,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్- హిజ్బొల్లా కాల్పుల విరమణ ఒప్పందం

**తెలుగు వెలుగు ప్రతినిధి**




ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్య 13 నెలల పోరాటానికి తెరపడింది. ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు.ఈ ఒప్పందం బుధవారం నుంచి అమలులోకి వచ్చింది. లెబనాన్‌లో పోరాటాన్ని నిలిపివేసి, 'హిజ్బొల్లా, ఇతర ఉగ్రవాద సంస్థల నుంచి ఇజ్రాయెల్‌ను రక్షించడం' ఈ ఒప్పందం లక్ష్యం అని యుఎస్, ఫ్రాన్స్ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'శాశ్వత కాల్పుల విరమణ' లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగిందని బైడెన్ ప్రకటించారు. ఒప్పందంలో భాగంగా, 60 రోజులలో హిజ్బొల్లా బ్లూ లైన్ (లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య అనధికారిక సరిహద్దు), లిటాని నదికి (ఉత్తర దిశకు సుమారు 30 కి.మీ దూరం) మధ్య ఉన్న ప్రాంతం నుంచి తన్న ÷టైర్లను, ఆయుధాలను తొలగిస్తుంది. లెబనాన్ సైన్యం ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుంటుంది. ఆయుధాలు, సైనిక నిర్మాణాలు తొలగిస్తారు, వాటిని మళ్లీ అక్కడ పునర్నిర్మించకుండా చూసుకుంటాయి. అదే 60 రోజులలో ఇజ్రాయెల్ నెమ్మదిగా తన దళాలను, పౌరులను అక్కడి నుంచి ఉపసంహరించుకుంటుంది. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు తమ ఇళ్లకు తిరిగి రావడానికి ఇది వీలు కల్పిస్తుందని బైడెన్ చెప్పారు.అమెరికా అధికారి ప్రకారం.. దక్షిణాన హిజ్బొల్లా స్థానంలో ఐదు వేల మందితో కూడిన లెబనాన్ దళాలను మోహరించడం ఈ ఒప్పందంలో ఉంది. అయితే, దీని గురించిన దోళనలు ఉన్నాయి. లెబనాన్ సైన్యం కాల్పుల విరమణను ఎలా అమలు చేస్తుంది? అవసరమైతే అది హిజ్బొల్లాతో తలపడుతుందా? ఇది బలమైన మత, జాతి సమూహ విభేదాలున్న దేశంలో పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. అయితే, ఒప్పందం ప్రకారం బాధ్యత లను పూర్తిగా నెరవేర్చడానికి తమ వద్ద తగినంత నిధులు, సిబ్బంది, సామగ్రి లేవని లెబనాన్ సైన్యం పేర్కొంది. కాగా, మిత్రదేశాల సహాయంతో లెబనాన్‌కు ఈ సమస్య నుంచి సడలింపు దొరకవచ్చు. హిజ్బొల్లా ప్రస్తుతం బలహీనంగా ఉందని చాలామంది పాశ్చాత్య అధికారులు అంటున్నారు. మొత్తం దేశంపై నియంత్రణను తిరిగి పొందడానికి లెబనాన్ ప్రభుత్వానికి ఇది అవకాశంగా మారింది.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 1701పై ఆధారపడి ఈ ఒప్పందం జరిగింది. ఇదే 2006లో ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్యన జరిగిన యుద్ధాన్ని ముగించింది. 1701 తీర్మానం ప్రకారం, లిటాని నదికి దక్షిణాన ఉన్న ప్రాంతంలో లెబనీస్ ప్రభుత్వ, యూఎన్ శాంతి పరిరక్షక దళం (యునిఫిల్) మినహా ఎలాంటి సాయుధ గ్రూపులు లేదా ఆయుధాలు ఉండకూడదు. అయితే, ఈ నిబంధనలను ఉల్లంఘించారని ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. హిజ్బొల్లా అక్కడ మౌలిక సదుపాయాలను నిర్మించిందని ఇజ్రాయెల్ వాదిస్తోంది. తమ భూభాగంపై సైనిక విమానాలు తీసుకొచ్చి ఇజ్రాయెల్ తీర్మానాన్ని ఉల్లంఘించిందని లెబనాన్ అంటోంది. ఈసారి ఉల్లంఘనలను గుర్తించడానికి యునిఫిల్, లెబనాన్, ఇజ్రాయెల్‌లతో కూడిన ప్రస్తుత పర్యవేక్షణ వ్యవస్థలో అమెరికా, ఫ్రాన్స్ చేరుతాయని యుఎస్ అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు, అమెరికా మద్దతుతో లెబనాన్‌లో స్వేచ్ఛగా సైనిక చర్య తీసుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని ప్రధాని నెతన్యాహు అన్నారు. ' ఒప్పందాన్ని ఉల్లంఘించి, హిజ్బొల్లా ఆయుధాలు పొందడానికి ప్రయత్నిస్తే.. మేం దాడి చేస్తాం. సరిహద్దుల్లో ఉగ్రవాద కేంద్రాలను పునర్నిర్మిస్తే దాడులు చేస్తాం. అది రాకెట్లను ప్రయోగించినా, సొరంగాలు తవ్వినా, రాకెట్లతో ట్రక్కులను తీసుకువచ్చినా దాడి చేస్తాం' అని ఆయన అన్నారు. 'హిజ్బొల్లా లేదా మరెవరైనా ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇజ్రాయెల్‌కు ముప్పు తలబెడితే అంతర్జాతీయ చట్టం ప్రకారం తనను తాను రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది' అని బైడెన్ మీడియా ప్రతినిధులతో చెప్పారు. ఈ ఒప్పందం లెబనాన్ సార్వభౌమత్వాన్ని గౌరవిస్తుందని కూడా ఆయన అన్నారు.

# ప్రపంచాన్ని పీడిస్తున్న ప్రధాన సమస్య వాయు కాలుష్యం.

## మన దేశంలోని అనేక పట్టణాలు ప్రాంతాలు వాయుకాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి.

**తెలుగు వెలుగు ప్రతినిధి**



ఆంధ్రా కాశ్మీర్‌గా కనువిందు చేసే చింతపల్లి, లంబసింగి ప్రాంతాలు దట్టమైన పొగమంచు పొరలచాటున కనిపించే అందమైన పర్వతాలు, లోయలు కాశ్మీర్‌ను తలపిస్తాయి. ఆహ్లాదకరంగా కనిపించే దట్టమైన పొగమంచు మాటున కనిపించని కాలుష్యం కాచుకొని వుంటోంది. అటు కాలుష్యం? ఇటు పొగమంచుతో దేశంలోని చాలా నగరాలు ఢిల్లీ బాటలో పయనిస్తున్నాయి. వాహనాలు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. దేశంలోని మహానగరాల గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడానికి నిర్దిష్ట ప్రణాళికలు లేవు. పెరుగుతున్న చలి తీవ్రత, పొగమంచుకు వాయు కాలుష్యం తోడై? మరింత ప్రమాదకరంగా మారుతున్నది. రాబోయే రోజులలో చలి తీవ్రత మరింత పెరుగుతుందని, సాధారణం కంటే అధికంగా వుంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ? కాలుష్య కోరల్లో విలవిలలాడుతోంది. వాతావరణ కాలుష్యం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రతి యేటా 70 లక్షల మందికి పైగా మరణిస్తున్నారని, ఈ సంఖ్య భారత్‌లో 16 లక్షలకు పైగా వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. వాయు కాలుష్యం నేరుగా వయస్సుపైనా ప్రభావం చూపుతోందని మరో అధ్యయనం చెబుతోంది. చలి తీవ్రత క్రమేపీ పెరిగి, ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తున్నాయి. ఇది కేవలం అసౌకర్యానికి సంబంధించిన విషయం కాదు. మానవ ఆరోగ్యానికి వినాశకరమైన పరిణామాలను కలిగించే అంశంగా చూడాలి. గాలిలో పెరిగిన కాలుష్యం? అనారోగ్యానికి కారణమౌతోంది. ప్రత్యేకించి వృద్ధులు, చిన్నపిల్లలు, ఇప్పటికే శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది మరింత ప్రమాదకరం. జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలు వుంటాయని, తగిన జాగ్రత్తలు అవసరమని వైద్యులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులున్నవారు ఈ సీజన్‌లో జాగ్రత్తగా వుండాలని వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరిస్తోంది. గాలి కాలుష్యంవల్ల న్యుమోనియా కేసులు పెరుగుతున్నాయని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'చలి అనేది శారీరక సమస్య మాత్రమే కాదు, మానసిక, శారీరక భావోద్వేగ సమస్య కూడా' అంటారో మానసిక శాస్త్రవేత్త. మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి రమణీయంగా, ఆహ్లాదకరంగానే వుంటుంది. దాని వెనుక పొంచివున్న కాలుష్యం, పొగమంచు, చలి తీవ్రత మనిషికే కాదు, జంతువులకు కూడా ముప్పుగా పరిణమిస్తోంది. దీన్ని ఈ రుతువులో వచ్చే చిన్న సమస్యగా కాకుండా? ప్రజల ఆరోగ్య సమస్యగా భావించి, ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలి.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690